



పప్పుల ధరలు పిరం

- కేజీ రూ.180లకు చేరిన కందిపప్పు
- రికార్డు స్థాయిలో పెరుగుతున్న ఇతర దినుసులు
- మండుతున్న ధరలతో వినియోగదారుల బెంబేలు

ఖమ్మం మార్కెట్, ఏప్రిల్ 28: మండే ఎండలకు తోడు బహిరంగ మార్కెట్‌లో మండుతున్న పప్పుల ధరలు ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. గత మూడు నెలలుగా పప్పుల ధరలు పెరుగుతూ పోతుండడంతో సామాన్యులపై తీవ్ర ఆర్థిక భారం పడుతోంది. ప్రజలు పప్పులు కొనాలంటేనే బెంబేలెత్తుతున్నారు. ఇదే అదునుగా వ్యాపారులు ధరలు పెంచి వినియోగదారులను నిలువు దోపిడీ చేస్తున్నారు. దానికి తోడు ప్యాకింగ్ ఆహార పదార్థాలపై కేంద్ర ప్రభుత్వం 12 శాతం జీఎస్టీ విధించడంతో ఆ ప్రభావంతో కూడా పప్పుల ధరలు మరింతగా పెరిగాయి. రెండు నెలల క్రితం వరకు బహిరంగ మార్కెట్‌లో కేజీ కందిపప్పు రూ.140నుంచి రూ.150వరకు ఉండగా ప్రస్తుతం రూ.170నుంచి రూ.180లకు పెరిగింది. ఈ ఏడాది రైతులు కంది పంట సాగు చాలా తక్కువ విస్తీర్ణంలో చేయడంతోపాటు తీవ్ర వర్షాభావ పరిస్థితి కారణంగా దిగుబడి సైతం తక్కువగా రావడంతో కంది పంట నిల్వలు తగ్గిపోయాయి. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం ఇతర దేశాల నుంచి పప్పులను, కందులను దిగుమతి చేసుకోవట్లేదు దీంతో రానున్న రోజుల్లో కందిపప్పు ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉంటుందని వ్యాపారులు పేర్కొంటున్నాయి. అంతే కాకుండా పప్పు మిల్లుల యజమాన్యాలు, హోల్‌సేల్ వ్యాపారులు ఇప్పటికే కంది పప్పును వారి గోదాంలలో నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రెండు నెలల క్రితం ఉన్న ధరలతో పోలిస్తే పప్పుల ధరలు కేజీకి సుమారు రూ.20 నుంచి రూ.40వరకు పెరగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.

రికార్డు స్థాయిలో పెరుగుతున్న ధరలు

గతేడాది కేజీ రూ.100ల నుంచి రూ.110ల వరకు లభించిన పెసర పప్పు ఈ ఏడాది భారీగా ధర పెరిగి వినియోగదారులకు చుక్కలు చూపిస్తోంది. పెసర పప్పు ప్రస్తుతం కేజీ రూ.130 నుంచి రూ.140కు చేరింది. అంతే కాకుండా



మినపగుండ్లు, పప్పు కేజీ రూ.150, బొబ్బర పప్పు కేజీ రూ.100నుంచి రూ.110, పచ్చి శనగపప్పు కేజీ రూ.90నుంచి రూ.100, మైసూర్‌పప్పు కేజీ రూ.100చేరడంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. దీంతో బహిరంగ మార్కెట్‌లలో పెరిగిన పప్పుల ధరలు వినియోగదారులకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి.

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి నామా



6

తల్లాడ సమావేశంలో మాట్లాడుతున్న నామా

మంచం పట్టిన లక్ష్మీకాలనీ

- జ్వరంతో యువకుడి మృతి
- పారిశుధ్య నిర్వహణ లోపమే కారణమని ప్రజల ఆందోళన
- పట్టించుకోని అధికారులు
- కనిపించని వైద్యశిబిరాలు

7

మృత్యువులోనూ వీడని బంధం

- రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ముల మృతి
- మణుగూరు మండలంలో విషాదం

7



రమేష్ (ఫైల్)



సంఘటన స్థలం వద్ద కృష్ణ మృతదేహం

రఘురాంరెడ్డికి భారీ మెజారిటీ రావాలి

- ప్రజలను వంచించిన బీఆర్‌ఎస్‌కు ఓటెందుకు వేయాలి
- జనం తిరస్కరించినా కేసీఆర్‌లో అహంకారం తగ్గలేదు
- సత్తుపల్లి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రులు తుమ్మల, పొంగులేటి



సత్తుపల్లిలో ప్రసంగిస్తున్న మంత్రులు తుమ్మల పొంగులేటి

సత్తుపల్లి, ఏప్రిల్ 28: రాష్ట్రంలోని అన్ని లోక్‌సభ స్థానాలకంటే ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డికి అత్యధిక మెజారిటీ రావాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ దిశగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పట్టుదలతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సత్తుపల్లిలోని మాధురి ఫంక్షన్‌హాల్లో ఆదివారం జరిగిన సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ రాష్ట్రంలో 15 లోక్‌సభ స్థానాలు గెలవటం ద్వారా రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఇటు పార్టీ, ప్రభుత్వం మరింత బలోపేతం అవుతాయన్నారు. ప్రజలందరి కోరిక మేరకు కాంగ్రెస్‌లో చేరిన తాను ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని జిల్లా అభివృద్ధికి వినియోగిస్తానన్నారు. జిల్లా రైతులకు గోదావరి జలాలు అందించటమే తన ముందున్న ఏకైక లక్ష్యమన్నారు. జిల్లాలో ఆయిల్‌పాం ఫ్యాక్టరీల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.

ప్రజలు తిరస్కరించినా కేసీఆర్‌లో తగ్గని అహంకారం


ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ను తిరస్కరించినా ఆయనలో అహంకారం ఇంకా తగ్గలేదని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మళ్లీ ఆయన లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని తిరుగుతున్నారని, అయితే ఆ పార్టీకి ప్రజలు ఓటు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. కాళేశ్వరం తదితర ప్రాజెక్టుల్లో రూ.లక్షన్నర కోట్లు దోచుకున్నందుకు బీఆర్‌ఎస్‌కు ఓట్లేయాలా.., రూ.7లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించినందుకు బీఆర్‌ఎస్‌కు ఓట్లేయాలా అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ దేశ పరువు, ప్రతిష్టలను ఇతర దేశాలకు తాకట్టు పెట్టారని విమర్శించారు. గంటకో ఖరీదైన దుస్తులు వేసుకొని దేశాలు తిరగటమే తప్ప దేశానికి మోదీ ఏం చేశారని ప్రశ్నించారు. ఎన్నికల తరువాత తమ ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందన్నారు.

ఆగస్టు 15నాటికి రైతులకు రూ.రెండు లక్షల రుణ మాఫీ చేస్తామన్నారు. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురాంరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

హామీలు అమలు చేయని కేసీఆర్, మోదీ: రఘురాంరెడ్డి

గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కేసీఆర్, మోదీ అమలు చేయలేదని కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి రఘురాంరెడ్డి విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పదేళ్లు ఫామ్‌హౌస్‌లో ఉన్న కేసీఆర్ ఇప్పుడు ఓట్లకోసం కట్టె పట్టుకొని తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో బీఆర్‌ఎస్ కనుమరుగవుతుందన్నారు. బీఆర్‌ఎస్, బీజేపీలకు గుణపాఠం చెప్పి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి గెలుపు ఖాయమైందని, భారీ మెజారిటీ కోసం మాత్రమే కార్యకర్తలు కష్టపడాలని సూచించారు. సత్తుపల్లి నియోజకవర్గం నుంచి 50వేల మెజారిటీ సాధించేలా అందరూ చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భారీ మెజారిటీ లక్ష్యంగా పాత, కొత్త అనే బేధం లేకుండా అందరు కార్యకర్తలు, నాయకులు కలసికట్టుగా పని చేయాలని టీఎస్‌ఈడబ్ల్యూఐడీసీ ఛైర్మన్ మువ్వా విజయబాబు కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావటంలో ఖమ్మం జిల్లా కీలక పాత్ర ఉందని, అందుకే జిల్లా నుంచి ముగ్గురికి మంత్రి పదవులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు.

6



గుర్తూ.. గుర్తుంచుకో..

- ఎన్నికల గుర్తులు మొత్తం 190
- గుర్తింపు పొందిన పార్టీలకు నిర్దేశిత సింబల్స్
- అక్షర క్రమంలో కేటాయింపు

6



పొత్తుల పదనిసలు

ఖమ్మం ఎంపీ సెగ్మెంట్‌లో ఆసక్తికర సమీకరణలు

అవసరం కొద్దీ రాజకీయ స్నేహం

వ్యూహాలతో వైరి పక్షాలతో చెట్టాపట్టాల్

తాజా ఎన్నికల్లోనూ గమ్మత్తయిన కూటమి

నాలుగు పర్యాయాల్లో పునరావృతమైన సిత్రాలు



ఖమ్మం జిల్లా ఐజేయూ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్‌అలీ

ఖమ్మంలో ఐజేయూ 3వ రాష్ట్ర మహాసభలు

- జూన్ రెండోవారంలో నిర్వహణకు సన్నాహాలు
- జిల్లా కార్యవర్గ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ

ఖమ్మంకార్పొరేషన్, ఏప్రిల్ 28: టీయూడబ్ల్యుజే-ఐజేయూ 3వ రాష్ట్ర మహాసభలు ఖమ్మంలో జూన్ రెండోవారంలో నిర్వహించనున్నట్టు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి విరాహత్‌అలీ పేర్కొన్నారు. టీయూడబ్ల్యుజే-ఐజూయూ ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు వనం వేంకటేశ్వర్లు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన విరాహత్‌అలీ మాట్లాడుతూ జర్నలిస్టు చరిత్రలో నిలిచిపోయేలా ఖమ్మంలో రాష్ట్ర మహాసభలు నిర్వహించుకొని జర్నలిస్టులు ఎదుర్కుంటున్న ఇళ్లస్థలాలు, హెల్త్‌కార్డులతో పాటు సంక్షేమపథకాల సాధనకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వృత్తిపరంగా జర్నలిస్టుల హక్కుల సాధనకు ఈ మహాసభలు ఉపయోగపడనున్నాయని తెలిపారు. ఈ మహాసభల తీర్మానాలతో రాష్ట్ర యూనియన్‌ను మరింత బలోపేతం చేయబోతున్నామన్నారు. ఈ సభలకు దేశంలోని పలు రాష్ట్రాలనుంచి ఐజేయూ ప్రతినిధులను ఆహ్వానించబోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం గడిచిన పదేళ్లలో జర్నలిస్టుల సంక్షేమాన్ని నిర్లక్ష్యంచేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి చిత్తశుద్ధి చూపిస్తోందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఖమ్మంలో జరిగే రాష్ట్ర మహాసభలో దశ,దిశ నిర్ణయించుకొని ముందుకు సాగుతామన్నారు. సమావేశంలో ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.రాంనారాయణ, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వేంకటేశ్వర్లు, ఏనుగు వేంకటేశ్వరరావు, ఐజేయూ జాతీయ కమిటీ సభ్యులు రవీంద్రశేషు పాల్గొన్నారు.

చేరికలు.. చీలికలు

- సత్తుపల్లి కాంగ్రెస్‌లో చేరికలపై గందరగోళం
- స్థానిక నాయకత్వ సమ్మతితోనే పార్టీలో చేరికలకు అవకాశం
- మరో నేత ద్వారా కొందరు హస్తం గూటికి చేరేందుకు యత్నం
- లోకల్ నాయకుల అభ్యంతరంతో నిలిచిన వ్యవహారం
- నియోజకవర్గంలో బయటపడుతున్న ఆధిపత్యపోరు

7



సమరమే...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెరుగుతున్న పొలిటికల్ హీట్

- నేడు కొత్తగూడేనికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా
- పార్టీ అభ్యర్థుల విజయంకోసం బహిరంగసభ
- రేపు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ రోడ్‌షో



కొత్తగూడెం, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): భద్రాద్రి జిల్లాలో లోక్‌సభ ఎన్నికల ప్రచారం వేడెక్కింది. రాజకీయ పార్టీల నేతల చూపు భద్రాద్రి జిల్లా వైపు మళ్లింది. ఖమ్మం లోక్‌సభ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు, మహబూబాబాద్ బీజేపీ అభ్యర్థి సీతారాంనాయక్‌ల విజయాన్ని కాంక్షిస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సోమవారం కొత్తగూడెంలో జరిగే బహిరంగసభలో పా ల్గొంటారు. ఈ మేరకు సభ ఏర్పాట్లను బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ పరిశీలించారు. సోమవారం ఉదయం విజయవాడ నుంచి కొత్తగూడేనికి హెలిక్యాప్టర్ ద్వారా చేరుకుంటారు. 12:35కి సింగరేణి ప్రకాశంస్టేడియం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొంటారు. అనంతరం హెలిక్యాప్టర్ ద్వారా 1.10గంటలకు మహబూబాబాద్ చేరుకుంటారు. ఈ బహిరంగసభలో నడ్డాతో పాటు కేంద్రమంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, జాతీయ నాయకులు కోవా లక్ష్మణ్, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి పాల్గొంటారు. నడ్డా పర్యటనకు జిల్లా పార్టీ నేతలు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సభకు జిల్లావ్యాప్తంగా సుమారు 30వేల మందిని సమీకరించేందుకు ఆ పార్టీ నేతలు కృషి చేస్తున్నారు. మొత్తం మీద బీజేపీ ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో గట్టి పోటీ ఇవ్వాలనే పట్టుదలతో ఉంది. ఇందుకోసం ఆ పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు విస్తృత ప్రచారం చేస్తున్నారు. అదేవిధంగా మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలోని బీజేపీ అభ్యర్థి సీతారాంనాయక్ విజయం కోసం ఇల్లెందు, పినపాక, భద్రాచలం నియోజకవర్గాల్లో ప్రచారం ముమ్మరం చేశారు.

నామా, కవిత కోసం రేపు కేసీఆర్ రాక..


ఇదిలా ఉండగా బీఆర్‌ఎస్ ఖమ్మం అభ్యర్థి, నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ అభ్యర్థి మాలోత్ కవిత విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం కొత్తగూడెంలో బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రోడ్డుషో నిర్వహించనున్నారు. ఈ రోడ్డును విజయవంతం చేయాలని ఆ పార్టీ నేతలు జిల్లా వ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు. కొత్తగూడెంలోని పోస్టాఫీస్ సెంటర్, త్రీటౌన్ సెంటరులో కేసీఆర్ రోడ్డుషో నిర్వహించనున్నారు.

నేడు ఖమ్మానికి కేసీఆర్ బస్సుయాత్ర

- రెండు రోజులపాటు ఉమ్మడి జిల్లాలో ఎన్నికల ప్రచారం
- కేసీఆర్ రాకతో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం



ఖమ్మం, ఏప్రిల్28(ఆంధ్రజ్యోతిప్రతినిధి):లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన బస్సుయాత్ర సోమవారం ఖమ్మం నగరానికి చేరుకోనుంది. ఉమ్మడి జిల్లాలో ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో సోమ, మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించన్నారు. ఖమ్మం బీఆర్‌ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు తరుపున రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహించనున్నారు. సోమవారం సాయంత్రం 5 గంటలకు ఖమ్మం నగర పరిధిలోని కాల్వొడ్డుకు చేరుకుని జడ్పీసెంటర్ వరకు ర్యాలీ నిర్వహిస్తారు. జడ్పీ సెంటర్‌లో రాత్రి 7 గంటలకు కార్నర్ సభలో ప్రసంగిస్తారు. అక్కడినుంచి ఇల్లెందు క్రాస్‌రోడ్డు, శ్రీశ్రీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి రాత్రికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఇంట్లో బస చేస్తారు. మంగళవారం తల్లాడలో కార్నర్ మీటింగ్ అనంతరం కొత్తగూడెంలో రోడ్‌షో నిర్వహించి నామా గెలుపు కోసం ప్రచారం సాగిస్తారు. రాత్రి అక్కడే బస చేసి బుధవారం మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. కేసీఆర్ పర్యటనకు ఖమ్మం బీఆర్‌ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ పలు చోట్ల రైతులతో కూడా మాట్లాడతారని సమాచారం. జిల్లాలో సాగునీరు లేక ఎండిపోయిన పంటలను పరిశీలించి రైతుల ఇబ్బందులను తెలుసుకోనున్నారు. కేసీఆర్ రాకతో ఉమ్మడి జిల్లాలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారంలో దూకుడు పెరగనుంది. ఇప్పటికే ఆ పార్టీ జిల్లా నాయకులు సభలు, సమావేశాలు, నియోజకవర్గాల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తుండగా ఖమ్మం లోక్‌సభ పరిధిలో ఎంపీ నామా నాగేశ్వరావు, మహబూబాబాద్ నియోజకవర్గంలో మాలోతు కవిత విస్తృతంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. కేసీఆర్ రాకతో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారంలో మరింత దూకుడు పెంచనుంది. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన లోటును పూడ్చుకుని పార్టీని ఎన్నికల్లో గెలుపు దిశగా నడిపించేందుకు కింది స్థాయి కార్యకర్తలు ప్రచారాన్ని సాగిస్తున్నారు. అయితే కేసీఆర్ పర్యటనపైనే జిల్లా నాయకత్వంతో పాటు కేడర్ కొండంత ఆశ పెట్టుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అన్ని నియోజకవర్గాల్లో భారీ ఆధిక్యతతో విజయం సాధించింది. లోక్‌సభ ఎన్నికల్లో ఆ ఆధిక్యాలను తగ్గించి ఓట్లు సాధించాలంటే బీఆర్‌ఎస్ భారీ కసరత్తు చేయాల్సిన అవసరం ఉంది.



పొత్తుల.. పదనిసలు

- ఖమ్మం ఎంపీ సెగ్మెంట్‌లో గత సమీకరణలు
- అవసరం కొద్దీ రాజకీయ స్నేహం
- వ్యూహాలతో వైరి పక్షాలతో చెట్టాపట్టాల్
- జరగబోయే ఎన్నికల్లో కూడా గమ్మత్తయిన కూటమి
- నాలుగు పర్యాయాల ఎన్నికల్లో పునరావృతమైన సిత్రాలు

రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరనే నానుడి ఖమ్మం ఎంపీ ఎన్నికలకు అచ్చుగుద్దినట్లు సరిపోతుంది. రాజకీయ అవసరాలకొద్దీ అప్పటివరకు మిత్రపక్షాలుగా ఉన్న రాజకీయ పార్టీలు వైరిపక్షంగా మారుతుంటారు. వైరి పక్షాలు కూడా మిత్రపక్షాలుగా మారడం సహజంగా మారింది. గడిచిన 20ఏళ్లలో ఖమ్మం ఎంపీ స్థానంలో జరిగిన ఎన్నికల్లో రాజకీయ పార్టీల మధ్య జరిగిన పొత్తులు, ఒప్పందాలు జిల్లా ప్రజలకు పరిపాటిగా మారింది. మే 13న జరుగనున్న ఎన్నికల్లో కూడా మళ్లీ రాజకీయ పార్టీల మధ్య ఏర్పడిన స్నేహ, శత్రు భావాలు కూడా ఖమ్మం నియోజకవర్గ రూటే సెపరేట్‌గా నిరూపిస్తున్నాయి.

వైరా, ఏప్రిల్ 28: 2004 నుంచి 2019వరకు నాలుగుసార్లు జరిగిన ఎంపీ ఎన్నికల్లో పొత్తుల పదనిసలు పసందుగా ఉన్నాయి. 2004లో కేంద్రంలో వాజ్‌పేయి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆ ఎన్నికల్లో టీడీపీని ఓడించి కాంగ్రెస్ గద్దెనెక్కేందుకు స్వతంత్ర భారతావనిలోనే తొలిసారి ఉమ్మడి ఏపీలో ఊహించని పొత్తులు ఏర్పడ్డాయి. ఉత్తర, దక్షిణ ధ్రువాలుగా ఉండే ఉభయ కమ్యూనిస్టు పార్టీలు కాంగ్రెస్‌తో జతకట్టాయి. సీపీఎం, సీపీఐతోపాటు బీఆర్ఎస్ కూడా కాంగ్రెస్‌తో జతకట్టింది. దాంతో 2004లో జరిగిన ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రేణుకాచౌదరికి ఈ మూడు పార్టీలు మిత్రపక్షంగా వ్యవహరించాయి. బీజేపీ మద్దతుతో పోటీచేసిన టీడీపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావుపై కాంగ్రెస్ అభ్యర్థి రేణుకాచౌదరి 1,07,313ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో రేణుకాచౌదరికి 5,15,783ఓట్లు రాగా, టీడీపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు 4,08,470ఓట్లు వచ్చాయి. సీపీఐఎంఎల్ న్యూడెమొక్రసీ అభ్యర్థి చంద్ర అరుణకు 50,590ఓట్లు లభించాయి.

2009 ఎన్నికల నాటికి మిత్రపక్షాలు శత్రుపక్షాలుగా మారాయి. 2004లో కాంగ్రెస్ అభ్యర్థి రేణుకాచౌదరికి మిత్రపక్షాలుగా ఉన్న సీపీఎం, సీపీఐ, బీఆర్ఎస్ తెలుగుదేశం పార్టీతో జతకట్టాయి. 2009 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు ఈ మూడు పార్టీలు అండగా ఉన్నాయి. ఈ ఎన్నికల సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. దాంతో ప్రతిపక్షంలో కాంగ్రెస్ ఉండగా మద్దతు ఇచ్చిన సీపీఎం, సీపీఐ, బీఆర్ఎస్ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు శత్రుపక్షాలుగా మారి ప్రతిపక్షంగా ఉన్న టీడీపీకి మిత్రపక్షాలుగా మారాయి. ఈ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు 1,24,448ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. నామాకు 4,69,368ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి రేణుకాచౌదరికి 3,44,920ఓట్లు, పీఆర్పీ అభ్యర్థి జలగం హేమమాలినికి 1,31,135ఓట్లు లభించాయి. ఈ రెండు ఎన్నికల్లో కూడా రేణుక, నామా గెలుపులో రెండు వామపక్షాలు, బీఆర్ఎస్ కీలకపాత్ర పోషించారు.

2014 ఎన్నికల్లో వామపక్షాలు చెరో దారి అయ్యాయి. ఆ ఎన్నికల్లో సీపీఐతో కాంగ్రెస్ జతకట్టగా, సీపీఎం వైసీపీతో చేయి కలిపింది. బీజేపీ మద్దతుతో టీడీపీ, తొలిసారి ఒంటరిగా బీఆర్ఎస్ పోటీచేశాయి. సీపీఎం మద్దతుతో పోటీచేసిన వైసీపీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి 10,995ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీచేయకుండా మిత్రపక్షమైన సీపీఐకి మద్దతు తెలిపింది. సీపీఐ అభ్యర్థి కంకణాల నారాయణకు 1,87,266ఓట్లు మాత్రమే వచ్చాయి. ఆయన మూడోస్థానానికి పరిమితమయ్యారు. గెలిచిన పొంగులేటికి 4,18,609ఓట్లు రాగా, బీజేపీ మద్దతుతో పోటీచేసిన టీడీపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు 4,07,614ఓట్లు లభించాయి. బీఆర్ఎస్ అభ్యర్థి బుడాన్‌బేగ్‌కు 88,944ఓట్లు లభించాయి.

2019ఎన్నికల్లో వామపక్షాలు చెరో దారిలోనే పయనించాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సీపీఐ, టీడీపీ మిత్రపక్షాలుగా వ్యవహరించాయి. బీఆర్ఎస్, సీపీఎం, బీజేపీ, జనసేన పార్టీలు ఒంటరిగా పోటీచేశాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు 1,67,613ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో నామాకు 5,66,621ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి రేణుకాచౌదరికి 3,99,008ఓట్లు వచ్చాయి. సీపీఎం అభ్యర్థి బోడ వెంకట్‌కు 57,102ఓట్లు, బీజేపీ అభ్యర్థి దేవకీ వాసుదేవరావుకు 20,488ఓట్లు, జనసేన పార్టీ అభ్యర్థి నార్ల సత్యనారాయణకు 19,315ఓట్లు లభించాయి.

ఈ ఎన్నికల్లో ఇలా...

మే 13న జరుగనున్న ఎన్నికల్లో కూడా పొత్తులు ఆసక్తికరంగా ఉన్నాయి. గత ఏడాది నవంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో చేతులు కలిపేందుకు నిరాకరించి ఒంటరిగా పోటీచేసిన సీపీఎం ఇప్పుడు జరుగనున్న ఖమ్మం ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతునిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్షంగా ఉన్న సీపీఐ కూడా కాంగ్రెస్‌తో చేతులు కలిపింది. కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి గురువారం నామినేషన్ వేసిన కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు. బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ఒంటరిగానే బరిలో నిలిచారు. ఎన్డీయేలో భాగస్వామి పక్షాలైన తెలుగుదేశం, జనసేన పార్టీలు తెలంగాణలో ఇంకా బీజేపీకి మద్దతుపై ఎలాంటి ప్రకటన చేయలేదు. ప్రస్తుతం బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు ఒంటరిగానే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. మొత్తంగా పొత్తుల పదనిసలు ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో పైవిధంగా ఉన్నాయి.





నువ్వా.. నేనా

- బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ప్రతిష్టాత్మకం
- సత్తుపల్లిలో 2004 తర్వాత ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దక్కని ఆధిక్యం
- గత ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ
- ఈ ఎన్నికల్లో పైచేయి కోసం పోరాటం

సత్తుపల్లి, ఏప్రిల్ 28: పార్లమెంట్ ఎన్నికల్లో సత్తుపల్లి సెగ్మెంట్ ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రతిష్టాత్మకంగా మారింది. పార్లమెంట్ ఎన్నికల్లో 2004లో మాత్రమే సత్తుపల్లి సెగ్మెంట్‌లో కాంగ్రెస్‌కు (3,900 ఓట్లు) ఆధిక్యత లభించింది. ఆ తరువాత సత్తుపల్లిలో కాంగ్రెస్‌కు ఆధిక్యత లభించలేదు. ఆ తరువాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్కో సారి ఒక్కో పార్టీకి ఆధిక్యత వచ్చింది. 2009లో నామా నాగేశ్వరరావు టీడీపీ నుంచి రేణుకా చౌదరి కాంగ్రెస్ అభ్యర్థులుగా ఉండగా టీడీపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు సత్తుపల్లి సెగ్మెంట్‌లో 18,600 ఓట్ల ఆధిక్యత లభించింది. 2014లో వైసీపీ అభ్యర్థిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన సీపీఐ అభ్యర్థి నారాయణ, టీడీపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావులతో పోటీ పడగా వైసీపీ అభ్యర్థికి ఈ సెగ్మెంట్‌లో 9,093 ఓట్ల ఆధిక్యత లభించింది. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని రేణుకా చౌదరిపై బీఆర్ఎస్ అభ్యర్థిగా ఉన్న నామా నాగేశ్వరరావుకు ఈ సెగ్మెంట్‌లో సుమారు 32వేల ఓట్ల ఆధిక్యత లభించింది.

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధిక్యత

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని డాక్టర్ మట్టా రాగమయి బీఆర్ఎస్ అభ్యర్థిపై 19,440ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటం, సత్తుపల్లిలో అధికార పార్టీ ఎమ్మెల్యే ఉండటంతో కాంగ్రెస్‌లో కేడర్ ఉత్సాహంగా ఉంది. అన్ని ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎన్నికల పోరులో దిగిన క్రమంలో సత్తుపల్లి సెగ్మెంట్‌పై ప్రధాన రాజకీయ పార్టీలు దృష్టి సారించాయి. 2019లో 32వేల భారీ మెజారిటీ సాధించిన బీఆర్ఎస్ ఎలాగైనా ఈ సెగ్మెంట్‌లో పట్టు సాధించాలని పావులు కదుపుతూండగా మరో పక్క కాంగ్రెస్ అభ్యర్థికి సత్తుపల్లి సెగ్మెంట్‌లో గత అసెంబ్లీ ఎన్నికల నాటి మెజారిటీ దాటి ఆధిక్యత సాధించాలని ఆ పార్టీ నాయకులు పట్టుదలతో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బంధువు కావటం, శ్రీనివాసరెడ్డి సొంత నియోజకవర్గం సత్తుపల్లి కావటంతో ఆయన కూడా ఈ నియోజకవర్గంలో భారీ ఆధిక్యత సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గతంలో నామా నాగేశ్వరరావు 2004 నుంచి నాలుగు పర్యాయాలు పోటీ చేసిన సందర్భంగా రెండు పర్యాయాలు సత్తుపల్లి సెగ్మెంట్ ఓటర్లు ఆయనకు మద్దతు పలికారు. వచ్చే ఎన్నికల్లో కూడా సత్తుపల్లి సెగ్మెంట్ ఓటర్లపై నామా నాగేశ్వరరావు ప్రధానంగా నమ్మకం పెట్టుకున్నారు. మొత్తంగా ప్రధాన పార్టీల నాయకులు సత్తుపల్లి సెగ్మెంట్‌లో ఆధిక్యత సాధించాలని ప్రతిష్టాత్మకంగా పని చేస్తున్నారు.

గుర్తూ.. గుర్తుంచుకో..

- ఎన్నికల గుర్తులు మొత్తం 190
- గుర్తింపు పొందిన పార్టీలకు నిర్దేశిత సింబల్స్
- అక్షర క్రమంలో కేటాయింపు

ఖమ్మం కలెక్టరేట్, ఏప్రిల్ 28: భారత ఎన్నికల సంఘం ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ప్రత్యేక గుర్తులను రూపొందించింది. గుర్తింపు పొందిన జాతీయ పార్టీలకు ప్రత్యేకంగా కేటాయించిన గుర్తులు కాకుండా స్వతంత్ర అభ్యర్థుల కోసం 190 గుర్తులను రూపొందించింది. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో ఉపసంహరణ అనంతరం బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తులను కేటాయించనుంది. తొలుత జాతీయ పార్టీల అభ్యర్థులను గుర్తించి వారికి వరుస నంబరు కేటాయించిన తర్వాత గుర్తింపు పొందిన రాష్ట్ర పార్టీ అభ్యర్థులను నమోదు చేస్తారు. ఒకటికన్నా ఎక్కువ రాష్ట్ర పార్టీల అభ్యర్థులు ఉంటే వారికిచ్చిన పేరు వివరాల ఆధారంగా తెలుగు వర్ణమాలను అనుసరించి వరుసలో కేటాయిస్తారు. అలా వారికోసం ఆయా పార్టీల గుర్తులను కేటాయిస్తారు. ఇక స్వతంత్ర అభ్యర్థులు వారి పేర్ల వర్ణమాల ఆధారంగా వరుస సంఖ్యలో కేటాయించి వారికి కోరుకున్న గుర్తులను కేటాయిస్తారు. ఇలాఎన్నికల సంఘం 190 గుర్తులను ఎంపిక చేసి ఉంచింది. వీటిలో కూడా 27 గుర్తులను ఇటీవలె ఎన్నికల సంఘం కొన్ని జాతీయ, రాష్ట్రీయ పార్టీలకు కేటాయించింది. వాస్తవంగా ఆయా పార్టీల అభ్యర్థులు పోటీలో ఉంటే ఆ గుర్తులను వారికే కేటాయిస్తారు.

ఈవీఎంలో అభ్యర్థుల కూర్పు ఎలాగంటే..

ఎన్నికల క్షేత్రంలో పోటీలో ఉండడం అంటే అభ్యర్థికి అన్ని రకాల టెన్షన్.. టెన్షన్... సెంటిమెంట్లు, బలాబలాలు ప్రత్యర్థిని ఇబ్బంది పెట్టే కుతంత్రాలు ఇంకెన్నో లెక్కలు సాధారణం.. ఇవన్నీ ఒక ఎత్తైతే ఈవీఎంలో తాను ఎక్కడున్నదీ ఓటర్లకు తెలపడానికి అనువైన నంబరు , చోటు కోసం అభ్యర్థులు ఆపసోపాలు పడుతుంటారు. అధికారులు మాత్రం బ్యాలెట్ కూర్పులో ఏ మాత్రం పొరబాటుకు తావు లేకుండా ఎన్నికల కమిషన్ సూచించిన నియమావళి , మార్గదర్శకాలను అనుసరించి ఒకటికి రెండు సార్లు చూసి వివరాలు ప్రకటిస్తారు.. తొలుత గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర పార్టీలను అభ్యర్థులను ఎంచుకుంటారు. నామినేషన్ పత్రాల్లో తమ పేరు ఇంటి పేరు నమోదు చేయడంలో ఒక్కొక్కరిదీ ఒక్కో పద్ధతి అందుకే నామినేషన్లతో పాటు బ్యాలెట్‌లో అభ్యర్థి పేరు ఎలా ఉండాలని కోరుకుంటారో ప్రత్యేకంగా రాసి ఇవ్వాలని సూచిస్తారు. ఇదే బ్యాలెట్లో సదరు అభ్యర్థికి చోటు కేటాయించేందుకు అధికారులకు ఆధారం. అభ్యర్థుల ప్రాధాన్యత క్రమాన్ని నిర్ధారించేందుకు మొదట జాతీయ పార్టీలకు సంబంధించి అభ్యర్థుల పేర్లను పరిశీలిస్తారు. వారిచ్చిన పేరులో మొదటి అక్షరాలను పరిశీలించి తెలుగు వర్ణమాల (పెద్దబాలశిక్ష) లోని అక్షరాలు, గుణింతాల ఆధారంగా వరుస క్రమాన్ని నిర్ధారిస్తారు. జాతీయ పార్టీల అభ్యర్థులను గుర్తించి వారికి వరుస నంబరు కేటాయించిన తర్వాత గుర్తింపు పొందిన రాష్ట్ర పార్టీ అభ్యర్థులను నమోదు చేస్తారు. ఒకటికన్నా ఎక్కువ రాష్ట్ర పార్టీల అభ్యర్థులు ఉంటే వారికిచ్చిన పేరు వివరాల ఆధారంగా తెలుగు వర్ణమాలను అనుసరించి వరుసలో కేటాయిస్తారు.

కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలి: నామా



మాట్లాడుతున్న ఎంపీ నామా

పాల్వంచ/కల్లూరు/తల్లాడ, ఏప్రిల్ 28: నన్ను గెలిపించండి మీ అందరికీ తలలో నాలుకలా ఉంటానని నాయకులు, కార్యకర్తలనుద్దేశించి బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పాల్వంచ గట్టాయిగూడెంలోని కిలారు నాగేశ్వరరావు స్వగృహంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జ్ వెంకటరమణ హాజరైన ఈ సమావేశంలో నామా మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలన అందిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజలు అసహనంతో ఉన్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో మాట తప్పిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. పార్లమెంట్‌లో ఎన్నో సమస్యలను పరిష్కరించానని అన్నారు. సమావేశంలో నాయకులు మంతపురి రాజుగౌడ్, దాసరి నాగేశ్వరరావు, కనగాల బాలకృష్ణ, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, బోడేపూడి బుల్లబ్బాయి, వనమా రాఘవేంద్రరావు, కాంపెల్లి కనకేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలను ఓడించాలి: నామా

కల్లూరు: మోసపూరిత వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తున్న కాంగ్రెస్, బీజేపీని లోక్‌సభ ఎన్నికల్లో ఓడించాలని ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ నామా నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. కల్లూరులో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ ముఖ్యుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. సోమ, మంగళవారాల్లో ఖమ్మం, తల్లాడలో జరగనున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, జడ్పీటీ సీ కట్టా అజయ్‌కుమార్, నాయకులు బోబోలు లక్ష్మణరావు, మేకల కృష్ణ, ఎస్‌కే కమ్లి, భాస్కర్‌రావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి గుణపాఠం చెప్పాలి

తల్లాడ: హైదరాబాద్ నుంచి దిగుమతి అయిన కాంగ్రెస్ అభ్యర్థికి ప్రజలు గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి, ఎంపీ నామా పిలుపుని చ్చారు. ఆదివారం రాత్రి తల్లాడ మండలం నారాయ ణపురం లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరమోహన్‌రెడ్డి అధ్యక్షత న జరిగిన సమావేశంలో నామా మాట్లాడారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు దుగ్గిదేవర వెంకట్‌లాల్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, కేతినేని చలపతిరావు, కోటిరెడ్డి, జీవీఆర్, కటికి నర్సింహారావు, చంద్రశేఖర్, యూసూబ్, దాసూరావు పాల్గొన్నారు.

ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

- వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్
- 30న రఘురాంరెడ్డి రోడ్‌షో
- సమావేశంలో పాల్గొన్న సీపీఎం



మాట్లాడుతున్న రాందాస్‌నాయక్

వైరా, ఏప్రిల్ 28: ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పిలుపునిచ్చారు. వైరాలోని మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తేనే తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చనని స్పష్టంచేశారు. ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురామిరెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈనెల 30న వైరాలో కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి రోడ్‌షో ఉంటుందని దీన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బొంతు రాంబాబు, వైరా నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు బొర్రా రాజశేఖర్, రామిరెడ్డి గోపాలరెడ్డి, వైరా మునిసిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మాజీ వైస్ఎంపీపీ కట్ల రంగారావు, వైరా, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, వడ్డే నారాయణ, పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతరాములు, నాయకులు మచ్చా బుజ్జీ, దాసరి దానియేలు, పణితి సైదులు, దొడ్డా పుల్లయ్య, చప్పిడి వెంకటేశ్వరరావు, దార్న రాజశేఖర్, బోళ్ల గంగారావు, పమ్మి అశోక్, బీడీకే.రత్నం పాల్గొన్నారు.

సుస్థిర పాలన బీజేపీకే సాధ్యం: తాండ్ర వినోద్‌రావు



తిరుమలాయపాలెంలో బీజేపీ అభ్యర్థి తాండ్ర ప్రచారం

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 28: దేశంలో సుస్థిర పాలన బీజేపీకే సాధ్యమని, మూడోసారి కేంద్రంలో బీజేపీ కిపట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల బీజేపీ కో ఇన్‌చార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు కోరారు. ఆదివారం మండలంలోని ఖమ్మం ఎంపీ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావుతో కలిసి తిరుమలాయపాలెంలో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రదాని మోదీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. దేశంలో కమ్యూనిస్టులకు కాలం చెల్లిందని, తమ ఉనికికోసం ఎన్నికల సమయంలో వివిధ పార్టీలతో పొత్తులు పెట్టుకుంటున్నారని, ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ కూడా ఎన్నికల సమయంలో అమలుకాని హామీలు ఇచ్చి గద్దెనెక్కాక వాటిని విస్మరించిందన్నారు. ఈ ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్పాలని కోరారు. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో బలమైన శక్తిగా బీజేపీ అవతరిస్తుందన్నారు ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సున్నా రవికుమార్, నరేందర్, సాయిరాం, చావా కిరణ్, శ్యామ్‌రాథోడ్,సంతోష్‌రెడ్డి, ప్రసాద్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే జిల్లాకు ప్రాధాన్యం

- రూ.రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతాం
- ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి
- అశ్వారావుపేట, దమ్మపేటలో ప్రచారం
- పాల్గొన్న ఎమ్మెల్యేలు ఆదినారాయణ, కనకయ్య



దమ్మపేట రోడ్‌షోలో పాల్గొన్న నాయకులు

అశ్వారావుపేట/దమ్మపేట, ఏప్రిల్ 28: కాంగ్రెస్ హయాంలోనే జిల్లాకు అత్యంత రాజకీయ ప్రాధాన్యం లభించిందని, 1970 దశకంలో జలగం వెంగళరావు ముఖ్యమంత్రి అయ్యారని, ఇన్నాళ్ల తరువాత జిల్లాలో ముగ్గురికి కీలక మంత్రి పదవులతో పాటు రాజ్యసభ సభ్యురాలిగా రేణకాచౌదరికి ప్రభుత్వంలో బాగస్వామ్యం లభించిందన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో బాగంగా అశ్వారావుపేట, దమ్మపేటల్లో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశాలలో కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, కోరం కనకయ్య ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 150రోజుల్లోనే హామీ ఇచ్చిన ఐదు గ్యారంటీలను అమలు చేసిందని, రూ.రెండు లక్షల రుణమాఫీ కూడ ఆగస్టు 15 నాటికి చేస్తామని సీఎం ప్రకటించారని వారు అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజా సొమ్మును దోపిడి చేసిందని, ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టుల్లో అవినీతికి పాల్పడిందన్నారు. బీజేపీ మతోన్మాదంతో దేశాన్ని విచ్ఛిన్నం చేస్తుందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో అశ్వారావుపేట నియోజకవర్గంలో 50వేల ఓట్లు మెజార్టీ ఇచ్చి ఆదరించాలని ఓటర్లను అభ్యర్థించారు. తనను గెలిపిస్తే జీవితాంతం ఖమ్మం జిల్లా ప్రజలకు సేవ చేసుకుంటూ ఖమ్మంలోనే జీవిస్తానని రఘురాంరెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో జూపల్లి రమేష్ సీపీఐ, సీపీఎం రాష్ట్ర నాయకులు సయ్యద్ సలీం, కె పుల్లయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మద్దినేని స్వర్ణకుమారి, మువ్వా విజయబాబు, కోటగిరి సత్యం బాబు, రావు గంగాధర్, చిన్నంశెట్టి యుగందర్, పర్వతనేని ప్రసాద్, అత్తలూరి వెంకట రామారావు, కక్కిరాల రమేష్, సుంకవల్లి వీరభద్రరావు, సొసైటీ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, తుమ్మ రాంబాబు,రాదయ్యపలువురు ప్రజా ప్రతినిదులు, నాయకులు పాల్గొన్నారు.

పలువురు కాంగ్రెస్ నాయకులు గైర్హాజరు

అశ్వారావుపేట, దమ్మపేట మండలాలలో జరిగిన కాంగ్రెస్ అభ్యర్థి రోడ్‌షోలకు ఆయా మండలాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు గైర్హాజరయ్యారు. పొంగులేటి వర్గీయులు ఏకపక్షంగ వ్యవహరిస్తూ పార్టీలో తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని, నియంతృత్వ ధోరణిలో వ్యవహరిస్తున్నారంటూ ఆదివారం దమ్మపేట మండలం అల్లిగూడెంలో సమావేశమై రోడ్‌షోలకు గైర్హాజరై నిరసన వ్యక్తం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆలపాటి ప్రసాద్, కేవీ సత్యనారాయణ, కొయ్యల అచుతరావు, ఎల్లిన రాఘవరావు, దొడ్డ ప్రసాద్, ఎర్ర వసంతరావు, కాసాని నాగ ప్రసాద్, సోయం ప్రసాద్, మొగళ్ళపు చెన్నకేశవరావు, జేస్త సత్యనారాయణ, బండి భాస్కర్ తదితరులు గైర్హాజరైన వారిలో ఉన్నారు.

సీపీఎం కార్యాలయానికి వెళ్లిన రఘురాంరెడ్డి

ఖమ్మంసంక్షేమవిభాగం: ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి ఆదివారం సీపీఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవన్‌కు వెళ్లారు. సీపీఎం నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, కళ్యాణం వెంకటేశ్వరరావు తదితరులతో సమావేశమయ్యారు. రఘురాంరెడ్డి మాట్లాడుతూ ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న సీపీఎం పార్లమెంట్ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. జిల్లా సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ బీజేపీని ఓడించందుకు ఖమ్మం లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇచ్చి ఆయన విజయానికి కృషిచేస్తామన్నారు. ఈసమావేశంలో కాంగ్రెస్‌నాయకులు తుమ్మల యుగంధర్, జావీద్, మిక్కిలనేని నరేంద్ర, చావా నారాయణరావు, సైదబాబు, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, మాదినేని రమేష్, డాక్టర్ భారవిపాల్గొన్నారు.

బరువు మోస్తా.. మీ బాధ్యతలు చూస్తా

- ఖమ్మం కూరగాయల మార్కెట్‌లో ఉల్లిపాయల బస్తా మోసిన కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి



ఉల్లిగడ్డబస్తా మోస్తున్న రఘురాంరెడ్డి

ఖమ్మంసంక్షేమవిభాగం, ఏప్రిల్ 28: బరువులు మోయగలను, మీ బాధ్యతలను మోయగలను అంటూ సీపీఎం, సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి ఆదివారం రాపర్తినగర్ కూరగాయల మార్కెట్‌లో హమాలీలతో కలిసి ఉల్లిపాయల బస్తాను మోశారు. అందరిలో ఒకడిగా ఉంటాన ని, ప్రజాసేవలో మమేకమై పనిచేస్తానని పేర్కొన్నారు. తొలుత 14వ డివిజన్ గొల్లగూడెం ఈద్గాలో వాకర్స్‌తో నడిచి వారిని ఓట్లు అభ్యర్థించారు. అనంతరం రాపర్తినగర్ కూరగాయల మార్కెట్‌కు వచ్చి వ్యాపారులను కలిశారు. ఆయన మాట్లాడుతూ తన స్వగ్రామం కూసుమంచి మండలం చేగొమ్మ అని, ఖమ్మంలో తనకు ఇల్లు ఉందని పేర్కొన్నారు. స్థానికుడైన తనను గెలిపించాలని కోరారు. స్థానికుడైన తనకు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు తెలుసని, వాటిని పరిష్కరించేందుకు తనవంతు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మె ల్సీ బాలసాని, ఖమ్మం నగర అధ్యక్షుడు జావీద్, మహిళ కాంగ్రెస్‌జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నాయకులు నాగండ్ల దీపక్‌చౌదరి, ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మద్దినేని స్వర్ణకుమారి, కమతం రామకృష్ణ, తోట ప్రసాద్ , షరీఫ్‌పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు 38వ డివిజన్ కార్పొరేటర్ రాజీనామా

యువజన విభాగం, విద్యార్థి విభాగం అధ్యక్షులు కూడా..

ఖమ్మంకార్పొరేషన్, ఏప్రిల్ 28: బీఆర్ఎస్‌కు ఒక కార్పొరేటర్, యువజన, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.. నగరంలోని 38వ డివిజన్ కార్పొరేటర్ ఆలియా షౌకత్‌అలీ బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్‌కు లేఖను పంపారు. బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణచైతన్య, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీబాబా తన రాజీనామా లేఖలను బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు పంపారు.

ఇల్లెందు అసెంబ్లీ కో ఆర్డినేటర్‌గా మంజుల



మంజుల

ఇల్లెందుటౌన్, ఏప్రిల్ 28: లోక్‌సభ ఎన్నికల్లో ఇల్లెందు అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ కో ఆర్డినేటరుగా కారేపల్లికి చెందిన కాంగ్రెస్ మహిళా నాయకురాలు పగడాల మంజులను నియమించారు. ఈ మేరకు ఆదివారం టీపీసీసీ వర్కింగ్‌ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్‌కుమా ర్‌గౌడ్ ఉత్తర్వులను జారీ చేశారు. మంజుల 25 సంవత్సరాలుగా కాంగ్రెస్‌లో వివిధ హోదాల్లో పని చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ రేణుకాచౌదరిల అనుచరురాలిగా పని చేస్తున్నారు. కాంగ్రెస్ కుటుంబం నుంచి వచ్చిన మంజు ల ఎన్ని ఒడుదుడుకులు ఎదురైన పార్టీని అంటిపెట్టుకుని ఉన్నారు. పగడాల మంజుల నియా మకం పట్ల సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొడ్డా డానియల్, సుదర్శన్‌కోరి, చిట్టిబాబు, పింగలి నరేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

మంత్రుల సమక్షంలో.. ఇద్దరు కౌన్సిలర్ల చేరిక



తుమ్మల సమక్షంలా కాంగ్రెస్‌లో చేరుతున్న సత్తుపల్లి మునిసిపల్ కౌన్సిలర్

సత్తుపల్లిరూరల్, ఏప్రిల్ 28: సత్తుపల్లి మునిసిపాలిటీ పాలకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీకి బిగ్‌షాక్... ఇద్దరు కౌన్సిలర్లు పార్టీని వీడి మంత్రుల సమక్షంలో ఆదివారం చేరారు. ఆదివారం సత్తుపల్లి పట్టణంలోని మాధురి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఖమ్మం లోక్‌సభ ఎన్నికల సన్నాహక సమావేశంలో రాష్ట్రమంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిలు హాజరయ్యారు. సత్తుపల్లి మునిసిపాలిటీ పాలకవర్గంలోని 10వ వార్డు కౌన్సిలర్ కంటె నాగలక్ష్మీ (జలగం నగర్), 12వ వార్డు కౌన్సిలర్ సలీమా ఖాతూన్ (ద్వారకాపూరికాలనీ)లు బీఆర్ఎస్‌ని వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరగా మంత్రులు తుమ్మల, పొంగులేటిలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం పార్లమెంట్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ప్రారంభమయ్యాయి.

చేరికలు.. చీలికలు

● సత్తుపల్లి కాంగ్రెస్‌లో చేరికలపై గందరగోళం

సత్తుపల్లి, ఏప్రిల్ 28: అధికార కాంగ్రెస్ పార్టీలో చేరికల వ్యవహారం గందరగోళంగా తయారైంది. ఇతర పార్టీల నుంచి ఎవరైనా చేరాలంటే స్థానిక ఎమ్మెల్యే, నాయకుల అనుమతి తప్పనిసరని పార్టీ అధిష్టానం చెబుతున్నా క్షేత్రస్థాయిలో కొన్ని పరిణామాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. ముఖ్యంగా సత్తుపల్లి నియోజకవర్గంలో చేరిక వ్యవహారంలో కొంత గందరగోళం నెలకొంది. స్థానిక ఎమ్మెల్యే నాయకుల అనుమతి లేకుండా చేరికలు ఉండబోవని కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ పలు సమావేశాల్లో తేల్చి చెప్పారు. కానీ ఇటీవల జరుగుతున్న పరిణామాలు పార్టీలో చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావటం, సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి రాగమయి గెలుపొందటంతో పార్టీ కేడర్ ఉత్సాహంగా ఉంది. ఈ క్రమంలో నియోజకవర్గంలో కొందరు ఇతర పార్టీ ల నుంచి కాంగ్రెస్‌లో చేరేందుకు ప్రయత్నించారు. కానీ స్థానిక నాయకుల అనుమతి లేకుండా ఎవరినీ పార్టీలో చేర్చుకోబోమని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకత్వం తేల్చిచెప్పింది. బీఆర్ఎస్ పార్టీలో అధికారం అనుభవించి గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి కోసం పని చేసిన వారు అధికారం కోసం కాంగ్రెస్‌లోకి వస్తే రానివ్వబోమని స్పష్టం చేశారు. దీనిని ఎమ్మెల్యే రాగమయి సహా కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ దయానంద్ కూడా సమర్థించటమే కాకుండా ఈ మేరకు పలు వేదికలపై కూడా ప్రకటనలు చేశారు.

తాజాగా చేరికలకు బ్రేక్....

సత్తుపల్లిలో ఆదివారం జరిగిన నియోజకవర్గస్థాయి సమావేశంలో సత్తుపల్లి మునిసిపాలిటీకి చెందిన ఐదుగురు కౌన్సిలర్లు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధమైందని భారీగా ప్రచారం జరిగింది. అయితే వీరంతా కాంగ్రెస్‌లో మరో నాయకుడి ద్వారా కాంగ్రెస్‌లో చేరేందుకు ఏర్పాట్లు చేసుకున్నట్లు ఎమ్మెల్యే అనుచరులకు సమాచారం అందింది. దీంతో సదరు కౌన్సిలర్లను ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దంటూ ఎమ్మెల్యే అనుచరులు పట్టుబట్టారని సమాచారం. అందులో భాగంగా కాంగ్రెస్ నాయకులు ముగ్గురు కౌన్సిలర్ల చేరికను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదంటూ పార్టీ పెద్దలకు తేల్చి చెప్పినట్లు ప్రచారం జరిగింది. దీంతో ఒక అగ్రనేత కలుగజేసుకొని పార్టీలో చేరికలను వాయిదా వేయాలని సూచించినట్లు తెలిసింది. ఈ క్రమంలో ఆదివారం ఐదుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరతారని ప్రచారం జరిగినా చివరకు ఇద్దరిని మాత్రమే పార్టీలో చేర్చుకున్నారు. నియోజకవర్గానికి చెందిన ఓ జడ్పీటీసీ సభ్యుడు కూడా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరాలని ప్రయత్నాలు జరుగుతున్నా ఆయన చేరికను కూడా స్థానిక కాంగ్రెస్ కేడర్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కార్యకర్తల మనోభావాలకు విలువ ఇస్తామంటూ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ దయానంద్ ప్రకటించారు. ఒక నాయకుడి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరికలకు కొందరు ప్రయత్నిస్తుంటే మరో నాయకుడు అడ్డుకోవటం నియోజకవర్గ కాంగ్రెస్ రాజకీయాల్లో ఆధిపత్యానికి తెరలేపినట్లయింది.

స్వార్థం కోసం వచ్చే వారిని చేర్చుకోవద్దు: మంత్రి తుమ్మల

గత రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్‌లో చేరికలు చర్చనీయాంశంగా మారాయి. ఈ క్రమంలో ఆదివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వార్థం, స్వలాభం, సంపాదన కోసం ఇతర పార్టీల నుంచి వచ్చే వారిని పార్టీలో చేర్చుకోవద్దని సూచించారు. స్థానిక నాయకులు, ఎమ్మెల్యే అంగీకారంతో పార్టీకోసం పనిచేసే వారిని చేర్చుకోవాలని సూచించారు. గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలు, నాయకులను గుర్తించాలని, వారికే నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని ఆత్మ మాజీ చైర్మన్ నున్నా రామకృష్ణ సమావేశంలో కోరారు. గత ఎన్నికల్లో కార్పొరేట్ శక్తులకు అమ్ముడుపోయిన నాయకులు ఎక్కడెక్కడికో పోయి పార్టీలో చేరుతున్నారని, అలాంటి వారు సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయికి వ్యతిరేకంగా పని చేసే అవకాశం ఉందన్నారు. అలాంటి వారి పట్ల జిల్లా మంత్రులు అప్రమత్తంగా ఉండి తమకు రక్షణ కల్పించాలని కాంగ్రెస్ నాయకుడు గాదె చెన్నారావు కోరారు. మొత్తంగా సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్‌లో చేరికల అంశం చర్చనీయాంశంగా మారింది.

రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు ప్రారంభం



పోటీల్లో పాల్గొన్న ఖమ్మం జిల్లా క్రీడాకారులు

ఖమ్మం స్పోర్ట్స్, ఏప్రిల్ 28: జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాయల నారాయణ మెమోరియల్ రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు ఆదివారం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. పోటీలను ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి ప్రారంభించారు. సుమారు 340 మంది క్రీడాకారులు హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్, మహ్మద్ జావెద్, జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలసాని విజయ్‌కుమార్, సెక్రెటరీ ఓలేటి సాంబమూర్తి, సంఘ బాధ్యులు డాక్టర్లు కూరపాటి ప్రదీప్ ఎకుమార్, ఎంజీవి. ప్రవీణ్, సుమంత్, జంగా కార్తిక్, రెజొనెన్స్ విద్యాసంస్థల అధినేత కొండా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై విషప్రచారాన్ని తిప్పికొట్టాలి

● ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 28: మహిళా సాధికారత కోసం కృషి చేయాల్సినటువంటి పాలకులు మహిళలపై సామాజిక మాధ్యమాల్లో విషపూరిత ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవని ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ అన్నారు. మండల పరిధిలోని సాయిప్రభాత్‌నగర్‌లోని ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో 'సామాజిక మాధ్యమాల్లో మహిళలపై దాడులు విద్యార్థుల పాత్ర' అనే అంశంపై ఆదివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక మ్యాధ్యమాలు, సినిమాలు నేడు మహిళలను అవమానకరంగా చిత్రీకరించినా, పాలకులు పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి నామాల ఆజాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వెంకటేష్, రాష్ట్ర నాయకురాలు ప్రతాపనేని శోభ, గుమ్మడి నర్సయ్య, సినిమా డైరెక్టర్ పరమేశ్వర్ హివ్రేల్, పృధ్వి, దీపిక, చైతన్య, నరేష్, రామకృష్ణ, హరీష్, పండు మౌనిక పాల్గొన్నారు.

పెళ్లి కావడం లేదని వ్యక్తి ఆత్మహత్య

బూర్గంపాడు, ఏప్రిల్ 28: పెళ్లి కావడం లేదని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని సారపాకలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సారపాక పంచాయతీలో గల గాంధీనగర్‌కు చెందిన అంగోతు శ్రీను(33) ఐటీసీ క్యాజువల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొంతసేపటికి గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఘటనకు సంబంధించి వివరాలు సేకరించారు. మృతుడికి వివాహం కావట్లేదని మనస్తాపంతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తల్లి దేవిలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సుమన్ తెలిపారు.

చర్ల నుంచి రాజమండ్రికి డీలక్స్ బస్సు ప్రారంభం

భద్రాచలం, ఏప్రిల్ 28: చర్ల నుంచి రాజమండ్రి వెళ్లే డీ లక్స్ బస్సు సర్వీసు ఆదివారం నుంచి ప్రారంభమైంది. చర్లలో సాయంత్రం 6.45కి బయలుదేరి భద్రాచలం కుక్కునూరు, అశ్వారావుపేట మీదుగా రాజమండ్రి వెళ్తుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు ఉపయోగించుకోవాలని కోరారు.

కుటుంబ సభ్యులకు పశ్చిమబెంగాల్ వాసి అప్పగింత

ఖమ్మంకార్పొరేషన్, ఏప్రిల్28: మతిస్థిమితం కోల్పోయిన పశ్చిమబెంగాల్‌వాసికి వైద్యం చేయించి, ఆరోగ్యం కుదుటబడిన తరువాత స్వయంగా అతడి స్వగ్రామానికి తీసుకువెళ్లి కుటుంబసభ్యులకు అప్పగించి మానవత్వం చాటుకున్నారు అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు. ఐదేళ్లక్రితం నగరంలోని ప్రకాష్‌నగర్‌లో మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్న 47ఏళ్ల వ్యక్తిని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా, వారు అన్నం ఫౌండేషన్‌లో చేర్పించారు. అక్కడ వైద్యం చేసిన అనంతరం ఇటీవల తన వివరాలు చెప్పాడు. తన పేరు సుజిత్ ప్రసాద్ సింగ్ అని, తనది పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని ముర్షిదాబాద్ జిల్లా బిందుపర గ్రామం అని చెప్పాడు. దీంతో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు జియాగంజి పోలీసులతో మాట్లాడి వివరాలు చెప్పడంతో వారు సుజిత్‌ప్రసాద్ కుటుంబ సభ్యుల వివరాలు తీసుకొని అతడికి సమాచారం ఇచ్చారు. శ్రీనివాసరావు అతడిని తీసుకొని బిందుపర గ్రామంలో అక్కడ జియాగంజ్ ఎస్‌ఐ బిశ్వజిత్ గోపాల్ సమక్షంలో కుటుంబ సభ్యులకు అప్పగించారు.

రైల్వేలైన్‌కి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 28: రైల్వే అధికారులు మార్కింగ్ చేసిన డోర్నకల్ నుంచి గద్వాల, పాపటపల్లి నుంచి యాదాద్రిపవర్‌ప్లాంట్ రైల్వేలైన్లకి వ్యతిరేకంగా మండల పరిధిలోని ఆరెకోడులో అన్నదాతలు ఆదివారం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఇప్పటికే కూసుమంచి, తిరుమలాయపాలెం, మండలాల్లో రైల్వేలైన్లకు వ్యతిరేకంగా అన్నదాతలు ఆందోళనలు చేశారు. సంతకాల సేకరణ చేపట్టారు. మండలంలోని చింతపల్లిలో అన్నదాతలు ఇప్పటికే సంతకాల సేకరణ చేపట్టారు.

విలేకరిపై కేసు నమోదు

బూర్గంపాడు, ఏప్రిల్ 28: పత్రిక విలేకరిని అని చెప్పి ఇసుక ట్రాక్టరు యాజమాని వద్ద డబ్బులు డిమాండ్ చేసిన వ్యక్తిపై శనివారం రాత్రి బూర్గంపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక పంచాయతీలో గల భాస్కర్ నగర్‌కు చెందిన కైపు రాజశేఖర్‌రెడ్డి అనే వ్యక్తి ట్రాక్టర్ ద్వారా ఇసుక రవాణా చేస్తుంటాడు. ఈ క్రమంలో సారపాకకు చెందిన నందమూరి లక్ష్మణ్ అనే వ్యక్తి ఓ చానల్ విలేకరిని అని చెప్పి ఇసుక తోలుకోవాలంటే ప్రతి రోజూ రూ.2,000 ఇవ్వాలని లేకుంటే పోలీసులకు సమాచారం ఇచ్చి ట్రాక్టరును పట్టిస్తానని బెదిరించేవాడని తెలిపారు. దీంతో భయపడిన డ్రైవర్ విలేకరి కుటుంబసభ్యులకు ఆన్‌లైన్ ద్వారా డబ్బులు చెల్లించి ఇసుక తోలుకున్నట్లు పేర్కొన్నారు. కాగా ఈ నెల 26న రాత్రి సమయంలో డ్రైవర్ వద్దకు విలేకరి వెళ్లి రూ.2వేలు తీసుకుని... నీవు ఇచ్చే రూ.2వేలు సరిపోవడం లేదని ఒకేసారి రూ.లక్ష కావాలని డిమాండ్ చేసి నగదు ఇవ్వని పక్షంలో ఇసుక తోలనివ్వనని బెదిరించినట్లు తెలిపారు. విలేకరి వేధింపులు తట్టుకోలేని డ్రైవర్ శనివారం అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సుమన్ తెలిపారు.

రోడ్లపైనే వాహనాలు

» మణుగూరు-ఏటూరునాగారం మధ్య ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

» సమస్యను పరిష్కరించాలని స్థానికుల వినతి

మణుగూరుటౌన్, ఏప్రిల్28: అది రాష్ట్ర ప్రధాన రహదారి.. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు, భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రోజు ఎక్కడో ఒక చోట ప్రమాదం సంఘటనలు చోటు చేసుకుంటునే ఉంటాయి. రోజు వందల సంఖ్యలో ప్రజలు ప్రయాణిస్తున్న ప్రజలు మాత్రం గమ్యం చేరే వరకు ప్రాణాలు చేతబూని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. వాహనాల డ్రైవర్ల అత్యుత్సాహం.. అధిక వేగం తో నిత్యం ట్రాఫిక్ సమస్యల నెలకొంటుంది. ద్విచక్ర వాహనాల దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదీ మణుగూరు-ఏటూరునాగారం రాష్ట్ర ప్రధాన రహదారిపై నెలకొన్న దుస్థితి. ఈ సమస్యపై ఇప్పటికే పలువురు సామాజిక నాయకులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యా దు చేసి బొగ్గు టిప్పర్లకు, ఇసుక లారీల డ్రైవర్లకు డ్రం కెన్‌డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని కోరారు. దీనిపై స్పం దించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సమాచారం.

అడ్డూ అదుపు లేని భారీ వాహనాలు..

మణుగూరు-ఏటూరునాగరం ప్రధాన రహదారిపై నిత్యం భారీ వాహనాలైన ఇసుక, బొగ్గు, యాష్ లారీలు వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నాయి. అయితే ఈ వాహనాలు రహదారిపై సాగించే రాకపోకలను.. అత్యధిక వేగాన్ని.. అధిక లోడ్‌లను.. సదరు లారీలకు ఉండాల్సిన ధ్రువ పత్రాలను, వాహనాలు నడిపే డ్రైవర్లకు నైపుణ్యం ఉందా.. అందుకు సంబంధించి లైసెన్సు ఉన్నాయా.. మద్యం మత్తులో వాహనాలను నడుపుతున్నాడా.. అని ప్రశ్నించే నాథుడే లేడన్న విమర్శలు ఎక్కువయ్యాయి. ఇందుకు జరుగుతున్న నిత్యం జరుగుతున్న ప్రమాదాలే కారణంగా చెబుతున్నారు. అటు ఎంవీఐ ఇటు పోలీసులు, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపణలు చేస్తున్నారు. నిత్యం రహదారిపై ట్రాఫిక్ సమస్య నెలకొంటుందని, తద్వార గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు.

రహదారులపైనే ఇసుక లారీల నిలిపివేత..

మణుగూరు సబ్ డివిజన్ పరిసర ప్రాంత గోదావరి నదీ తీర ఇసుక రీచ్‌లకు వచ్చే లారీలు, ఇసుక లోడ్‌లతో వెళ్లే లారీలు ప్రధాన రహదారిపై నిలుపుతుండడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. అదీ కాక అత్యధిక ఇసుక లోడ్‌తో వెళ్లే లారీలు.. జీరో బిల్లు లోడుతో వెళ్లే ఇసుక లారీలు తమ గమ్యానికి త్వరగా చేరుకోవాలనే ఆత్రుతతో ట్రాఫిక్ నిబంధనలు విరుద్ధంగా వాహనా డ్రైవర్లు ఇష్టానుసారంగా వ్యవహరించే తీరే ప్రమాదాలకు, ట్రాఫిక్ సమస్యకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. దీంతో పాటు బీటీపీఎస్‌కు వచ్చే యాష్ ట్యాంకర్ వాహనాలు కూడా బీటీపీఎస్ సమీపంలో ప్రధాన రహదారిపైనే గంటలు, లేదా రోజుల తరబడి నిలిపి ఉంచడం కూడా ఓ కారణంగా తెలుస్తోంది.

మణుగూరు ఏరియాలోని ఓసీ గనులనుంచి బొగ్గును బీటీపీఎస్‌కు రోజు వందల సంఖ్యలో టిప్పర్ లారీలు అడ్డు.. అదుపు లేకుండా ఇష్టానుసారంగా తిరుగుతున్నాయి. బొగ్గు టిప్పర్‌లను చూస్తేనే రహదారికి సమీప గ్రామాల ప్రజలు భయపడే పరిస్థితులున్నాయంటే టిప్పర్ డ్రైవర్ల నిర్లక్ష్య దోరణి, అతి వేగం ఏ మేరకు ఉంటుందో ఊహించుకోండి అంటూ ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. బొగ్గు టిప్పర్లతో జరిగిన ప్రమాదాలు అనేకమున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ముఖ్యంగా డ్రైవర్లకు 24 గంటల డ్యూటీతో సరిగ నిద్ర లేకపోవడం, నైపుణ్యమున్న లైసెన్స్ డ్రైవర్లు లేకపోవడం ఓ కారణం కాగా డ్రైవర్లకు ట్రిప్‌లపై టార్గెట్లు నిర్ణయించడం ప్రధాన కారణమని పలువురు లారీ యజమానులు, డ్రైవర్లు వాపోతున్నారు. రహదారులపై రాకపోకలు సాగించే వాహనాలనే కాకుండా బొగ్గు టిప్పర్ లారీలు వాటికి అవే ఢీ కొన్న సంఘటనలు అనేమున్నాయి. ఇప్పటికైనా సంబంధిత పోలీస్, రోడ్ ట్రాన్స్‌పోర్ట్, సింగరేణి, బీటీపీఎస్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోని ట్రాఫిక్ సమస్యతో పాటు ప్రమాదాల నివారణకు ఓ పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రధాన రహదారిపై నిలిచిన భారీ వాహనాలు (ఫైల్)

ముహూర్తాల్లేవ్...

» నేటి నుంచి శుక్ర మౌఢ్యమి..

» జూన్ వరకు స్తంభించనున్న శుభకార్యాలు



ఖమ్మం సాంస్కృతికం, ఏప్రిల్ 28: శుక్ర, గురు మౌఢ్యాల(మూఢాల)ప్రభావంతో ఈనెల 29 నుంచి జూన్ నెల వరకు శుభకార్యాలు స్తంభించనున్నాయి.. వివాహాది శుభ కార్యాలతోపాటు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, గృహప్రవేశాలు వంటి శుభ కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడనుంది.. సూర్యుని కాంతి గురుగ్రహం మీద పడినపుడు గురు మౌఢ్యమి, శుక్రుడి మీద పడినపుడు శుక్రమౌఢ్యమి ఏర్పడుతాయి. ఇందువల్ల గ్రహాల గమనం తెలియదు కనుక ఆ సమయాలలో శుభ ముహూర్తాలు నిర్ణయించరు. పంచాంగం ప్రకారం ప్రతి ఏటా శ్రీరామ నవమి అనంతరం రెండు నెలల పాటు పెళ్లిళ్లు తదితర శుభకార్యాలు వేల సంఖ్యలో జరుగుతాయి. కానీ ఈ ఏడాది శుక్ర మౌఢ్యమి 29వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ ఆషాఢ శుద్ధ తదియ వరకు ఉంటుంది. దాని తరువాత, గురు మౌఢ్యమి మే నెల 7వ తేదీన చైత్రబహుళ చతుర్దశిన ప్రారంభమై జూన్ 7వతేదీ జేష్ఠ శుక్ల పాఢ్యమి వరకు కొనసాగుతుంది. దీంతో ఆయా మూఢాలు తొలగేదాక శుభకార్యాలు నిర్వహించరు. కానీ ఈఏడాది వరుసగా వచ్చిన రెండు మూఢాల కారణంగా శుభ కార్యాలపై ఆధారపడే వారికి జీవనోపాధి స్తంభించనుంది. వైశాఖ, జేష్ఠ, ఆషాఢ మాసాలలో పూర్తిగా శుభముహూర్తాలు స్తంభించనున్నాయి. జూన్ నెలలో ముహూర్తాలు తిరిగి ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నప్పటికీ శుభకార్యాలు అంతగా ఊపందుకునే పరిస్థితి ఉండదు. వివాహాలు వంటి భారీ కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రజలు వేసవి కాలాన్ని అనుకూలంగా భావిస్తారు. కానీ జూన్, జూలై శ్రావణ, భాద్రపద మాసాలలో వర్షాలు ప్రారంభమయ్యే అవకాశం ఉండటంతో పెళ్లిళ్ల వంటి పనులకు ఆటంకాలు ఏర్పడతాయని వెనకాడుతారు.

ఐదు నెలల పాటు శుభకార్యాలకు ఆటంకమే..

ఆమంచి సురేష్ శర్మ, పురోహితుడు

వరుసగా శుక్ర, గురు మౌఢ్యాలు సంభవించే ప్రభావాల కారణంగా వివాహాలు మొదలుకొని తదితర అన్ని శుభకార్యాలకు ఆటంకం ఏర్పడుతుంది. గురు, శుక్ర గ్రహాలపై సూర్య కాంతి ప్రభావంతో ఈతరహా మౌఢ్యాలను నిర్ణయిస్తారు. ఈకాలంలో ముహూర్తాలు నిర్ణయించరు. ముందుగా శుక్ర మౌఢ్యమి, ఆపిదప గురు మౌఢ్యమి సంభవిస్తుంది. ఇవి జూన్ 6వ తేదీ వరకు కొనసాగుతాయి.

అమెరికాలో ఘనంగా రామయ్య కల్యాణం

» హోస్టన్‌లో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ప్రవాసభారతీయులు

భద్రాచలం, ఏప్రిల్ 28: అమెరికాలోని హోస్టన్‌లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముం దుగా సీతారామచంద్రస్వామివారిని వేదికపై ఆసీనులను చేసి విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కం కణదారణ నిర్వహించగా శుభముహూర్తంలో జీలకర్రబెల్ల, మాంగల్యధారణ నిర్వహించడంతో రామయ్య కల్యాణ క్రతువు సంప్రదాయబద్ధంగా ముగిసింది. 14 ఏళ్లుగా హోస్టన్‌లోని ప్రవాసభారతీయులందరూ శ్రీరామనవమిని పురస్కరించుకొని కల్యాణాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాలుగువేల మంది భక్తులు పాల్గొనగా, 80 కుటుంబాలు ఇందుకు సంబంధించిన వ్యయాన్ని పూరించాయి. ఇదిలా ఉండగా రామయ్య కల్యాణం కోసం తలంబ్రాలను ఎంతో పవిత్రంగా భద్రాద్రి రామయ్య సన్నిధి నుంచి హోస్టన్‌కు ప్రవాస భారతీయుల కుటుంబ సభ్యులు పంపిస్తున్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

మూలవరులకు అభిషేకం, స్వర్ణ పుష్పార్చన

భద్రాచలం, ఏప్రిల్ 28: భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో స్వామి వారి మూలవరులకు ఆర్జిత సేవలో భాగంగా అభిషేకం, స్వర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఈ సేవల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణ దారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణను వైదిక సిబ్బంది నిర్వహించారు. నిత్యకల్యాణ సేవలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మంచం పట్టిన లక్ష్మీకాలనీ

» జ్వరంతో యువకుడు మృతి

» పారిశుధ్య లోపమే ప్రధాన కారణమని ప్రజల ఆందోళన

» పట్టించుకోని అధికారులు

» కనిపించని వైద్యశిబిరాలు

చర్ల, ఏప్రిల్ 28: చర్ల మండలంలోని లక్ష్మీకాలనీ పంచాయతీ మంచం పట్టింది. లక్ష్మీకాలనీ, డబుల్ బెడ్‌రూం వీధుల్లో జ్వర పీడితులు కనిపిస్తున్నారు. కాలనీలో పంచాయతీల్లో పారిశుద్ధ్యం లోపం కారణంగానే జ్వరాలు వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ప్రతి వీధిలో అనేక మంది జ్వర బాధితులు కనిపిస్తుంటే, వైద్యఆరోగ్య శాఖ అధికారులు నామ మాత్రంగా వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం లక్ష్మీకాలనీకి చెంది న గిరిజన యువకుడు వాసం వినోద్ (22) జ్వరంతో మృతి చెందాడు. ప్రైవేట్ ల్యాబుల్లో వైద్య పరీక్షలు చేపిస్తే ఎన్ఎస్1 పాజిటివ్, టైఫాయిడ్ వస్తుందని బాధితులు చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చర్ల మండలంపై దృష్టి సారించాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.

లక్ష్మీకాలనీ, డబుల్ బెడ్ రూం వీధుల్లో సుమారు 200 కుటుంబాలు ని వాసం ఉంటున్నాయి. కొద్ది రోజుల నుంచి వీధు ల్లో జ్వర బా ధితుల సంఖ్య పెరుగుతోంది. కొంత మం ది చర్ల ప్రభుత్వ వైద్యశాల, మరికొంత మంది ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారు. మరి కొంతమంది పట్టణాలకు పరుగులు తీస్తున్నారు. 10 రోజుల నుంచి సుమారు 50 నుంచి 65 మంది జ్వరాల భారీన పడ్డామని గ్రామాలకు చెందిన గిరిజనులు చెబుతున్నారు. జ్వరం వస్తే డెంగ్యూ టైఫాయిడ్ అని రిపోర్టులు వస్తున్నాయని అంటున్నారు. నగదు లేక కొంత మంది వైద్య పరీక్షలు కూడా చేపించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు.



జ్వరంతో బాధపడుతున్న మహిళ

డబుల్‌బెడ్‌రూం, లక్ష్మీకాలనీలో పారిశుధ్య లోపం ఎక్కువ ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. వీధుల్లో చెత్తా చెదారం పెరుకుపోవడం దోమల వ్యాప్తికి కారణమనే వాదన వినిపిస్తోంది. అలాగే డంపింగ్ యార్డ్‌కూడా కాలనీకి దగ్గర ఉందని పేర్కొంటున్నారు. కనీసం పంచాయతీ అధికారులు వాటిని శుభ్రం చేయడం లేదని వాపోతున్నారు.

అనేక మంది జ్వరాల భారీన పడి ఇబ్బంది పడుతుంటే కనీసం అధికారులు వైద్య శిబిరాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా నెలలో రెండుమార్లు శిబిరాలు నిర్వహించామని, వైద్య సిబ్బంది చెబుతుండగా, లక్ష్మీకాలనీలో మాత్రం శిబిరాలు నిర్వ హించలేదని స్థానికులు చెబుతున్నారు. అలాగే ఆర్ఎంపీలను ఆశ్రయిస్తే వచ్చిరాని వైద్యం చేస్తున్నారని, కొంత మంది టెస్టుల పేరుతో దండుకుంటున్నారని చెబుతున్నారు. ఇప్పటికైనా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, కలెక్టర్, డీఎంహెచ్‌వో చర్ల మండలంపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

జ్వరంతో యువకుడు మృతి

లక్ష్మీకాలనీకి చెందిన వాసం వినోద్ అనే యువకుడు ఆదివారం జ్వరంతో మృతి చెందాడు. వినోద్ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తుంటాడు. నాలుగు రోజుల క్రితం జ్వరం భారీన పడ్డాడు. కాగా గ్రామంలోని ఆర్ఎంపీల వద్ద వైద్యం చేయించుకున్నాడు. ఇదే క్రమంలో జ్వరం తగ్గకపోవడంతో భద్రాచలం, అక్కడి నుంచి వరంగల్, తరలించే క్రమంలో మృతి చెందాడు. వినోద్ మృతితో లక్ష్మీకాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. దీంతో జ్వర పీడితుల్లో భయాందోళన మొదలైంది.



వినోద్

రూ2.62 లక్షల గంజాయి పట్టివేత



గంజాయిను స్వాధీనం చేసుకున్న పోలీసులు

భద్రాచలం, ఏప్రిల్ 28: భద్రాచలంలోని కూనవరం రోడ్డులో ఆదివారం పట్టణ పోలీసులు రూ.2,62,500 విలువైన పదిన్నర కేజీల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, నెల్లూరుకు చెందిన సాంబయ్యపాలెం శ్యామ్, యాకసిరి జగదీష్‌కుమార్ అనే వ్యక్తులు ద్విచక్ర వాహనంపై గంజాయితో పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా పట్టుకొని, వారి లగేజీని తనిఖీ చేశారు. వారు జల్సాలకు అలవాటు పడి సీలేరు నుంచి గంజాయి కొనుగోలు చేసి తీసుకుస్తుండగా భద్రాచలంలో పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి బైక్, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని, రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

ఖమ్మంక్రైం, ఏప్రిల్28: నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళ మెడలోని బంగారు గొలుసును లాక్కొని పారిపోయిన సంఘటన ఆదివారం సాయంత్రం ఖమ్మం నగరంలో జరిగింది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని కవిరాజ్‌నగర్ రోడ్ నెం.13లో ఓ మహిళ చేతిలో రెండు బ్యాగులు పట్టుకుని నడుచుకుని వెళుతుంది. అదే సమయంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్రవాహనంపై వచ్చి ఆమె మెడలోని బంగారు గొలుసు లాక్కొని పారిపోయాడు. వచ్చిన వ్యక్తి ద్విచక్రవాహనానికి నెంబర్ ప్లేటు కూడా లేకుండా వచ్చాడు. అనంతరం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు ఆప్రాంతంలోని సీసీ కెమెరాల పరిశీలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

బాలికకు వివాహం

దుమ్ముగూడెం ఏప్రిల్ 28: మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన మైనర్‌బాలిక(14)కు ఆదివారం చట్ట విరుద్ధంగా వివాహం జరిగినట్లు సమాచారం. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి ప్రాంతంలో అదే ప్రాంతానికి చెందిన వ్యక్తితో వివాహం జరిగినట్లు సమాచారం. ఈ విషయమై సీడీపీవో నవ్యశ్రీకు సమాచారం అందడంతో వివరాలు సేకరించే పనిలో పడ్డారు. ఇప్పటికే బాలిక మేనమామతో మాట్లాడారని తెలిసింది సోమవారం దీనిపై కౌన్సిలింగ్ నిర్వహించి, కేసు పెట్టనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

సుబాబుల్ పంట దగ్ధం

● రూ.ఐదు లక్షల ఆస్తి నష్టం

మధిరరూరల్, ఏప్రిల్ 28: మధిర మండలం అల్లీనగరం గ్రామంలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో ఓ రైతుకు చెందిన ఎనిమిదెకరాల్లోని సుబాబుల్ పంట కాలిపోయింది. అల్లీనగరం గ్రామ శివారులో వాసిరెడ్డి ఉపేంద్రరావు అనే రైతుకు చెందిన 12ఎకరాల సుబాబుల్ పొలం ఉంది. ఈ రైతు పొలం పక్కనే మొక్కజొన్న వేసిన రైతు చెత్తను తగులబెట్టడంతో పక్కనే ఉన్న సుబాబుల్ పంటకు అంటుకొని ఎనిమిదెకరాల్లోని పంట దగ్ధమైంది. సుమారు రూ.ఐదులక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు పేర్కొన్నాడు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఖమ్మంక్రైం, ఏప్రిల్28: అప్పుల బాధతో ఇటీవల గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఆదివారం ఖమ్మం నగరంలో జరిగింది. నగరంలోని పార్శీబందానికి చెందిన అంబటి శ్రీకాంత్ (35) అనే వ్యక్తి అప్పులు కావడంతో మనస్తాపానికి గురై వారం రోజులు క్రితం గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతడిని ఓ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

వాయిదా డబ్బులు చెల్లించలేదని దాడి

» పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

మధిరరూరల్, ఏప్రిల్ 28: వాయిదాల డబ్బులు సక్రమంగా చెల్లించడం లేదని ఓ ఫైనాన్స్ సంస్థ సభ్యులు దాడికి పాల్పడిన సంఘటన మధిర మండలం ఆత్కూరు గ్రామంలో ఆదివారం జరిగింది. ఈ విషయమై బాధితులు మధిర టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫైనాన్స్ ఉద్యోగులపై ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్కూరు గ్రామానికి చెందిన ఖమ్మంపాటి ఆనందరావు, అతని కోడలు స్వాతి మధిరలోని స్పందన ఫైనాన్స్ సంస్థ నుంచి తాము రూ.62వేలు ఫైనాన్స్‌గా రుణం తీసుకున్నామని తెలిపారు. 24నెలల్లో నెలకు రూ.3,100చొప్పున చెల్లించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. అయితే 23నెలలపాటు తీసుకున్న రుణం నెలనెలా చెల్లించడం జరిగిందన్నారు. చివరినెల రూ.3,100మాత్రమే బాకీ చెల్లించాల్సి ఉందన్నారు. స్పందన ఫైనాన్స్ సంస్థకు చెందిన ఉద్యోగులైన సునీల్, కిరణ్, క్రాంతికుమార్, వెంకటకృష్ణలు శనివారం సాయంత్రం ఆత్కూరు గ్రామానికి వెళ్లారు. కిస్తీ చెల్లించాల్సిన ఖమ్మంపాటి స్వాతి ఇంటికి వెళ్లారు. నెల కిస్తీ చెల్లించలేదని నోటిదురుసుగా మాట్లాడారు. ఇంట్లో ఉన్న ఆనందరావు, స్వాతి, వారి తోటికోడలు అయిన అపర్ణలను దూషిస్తూ కిస్తీ ఎందుకు కట్టరంటూ గొడవకు దిగారు. ఇద్దరిపై దాడి దిగారు. ఈ ఘర్షణలో ఇరువురికి స్వల్ప గాయాలయ్యాయి. బాధితులు జరిగిన ఘటనపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఫైనాన్స్ సంస్థ ఉద్యోగులు నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే ఫైనాన్స్ తీసుకున్న నెలవారి రుణం అడిగేందుకు వెళ్లిన తమపై దాడి చేసి కొట్టాడని స్పందన ఫైనాన్స్ సంస్థ ఉద్యోగి వెంకటకృష్ణ ఆనందరావుపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మృత్యువులోనూ వీడని బంధం

» రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ముల మృతి

» మణుగూరు మండలంలో విషాదం

కరకగూడెం, ఏప్రిల్28: మృత్యువు వెంటాడి అన్నదమ్ములను కబలించింది.. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములను రోడ్డు ప్రమాదంలో బలితీసుకుంది. దీంతో ఒకే కుటుంబంలో విషాదాన్ని మిగిల్చిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో ఆదివారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మణుగూరు మండలం శివలింగాపురం పరిధిలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన బిజ్జ రమేష్(45), విజయనగరం గ్రామంలో ఉంటున్న తన సోదరుడు కృష్ణ(42) ద్విచక్ర వాహనంపై రేగళ్ల గ్రామంలోని బంధువుల ఇంటి వద్ద కృష్ణ కుమార్తెను తీసుకువంచేందుకు ఇద్దరు కలిసి ద్వి చక్ర వాహనం బయలుదేరారు. ఈ క్రమంలో కలవలనాగారం పరిధిలోని మూలమలుపు వద్ద అదుపుతప్పి చెట్టును ఢీ కొనడంతో రమేష్ అక్కడికక్కడే మృతి చెందగా, కృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో మణుగూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. అక్కడ పరిస్థితి విషమంగా ఉండటంతో భద్రాచలం వైద్యశాలకు తరలించారు. వైద్య చికిత్స పొందుతూ కృష్ణ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రమేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మణుగూరు తరలించారు. మృతుడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రాజేందర్ తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందడంతో కొమ్ముగూడెం, విజయనగరం గ్రామాల్లో విషాదఛాయాలు అలుమున్నాయి.



రమేష్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ రాజేందర్

రేషన్ బియ్యం పట్టివేత

మణుగూరు, ఏప్రిల్ 28: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మణుగూరు పోలీసులు పట్టుకున్నారు. మణుగూరు నుంచి అక్రమంగా ఆటోలో తరలిస్తున్న 40 క్వింటాల బియ్యాన్ని మణుగూరు పోలీసులు వాహన తనిఖీల్లో పట్టుకున్నారు. ఈ విషయంపై పోలీసులు విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

వడదెబ్బతో వ్యక్తి మృతి

కామేపల్లి, ఏప్రిల్ 28: కామేపల్లి మండలంలో ఆదివారం వడదెబ్బతో ఒక వ్యక్తి మృతి చెందాడు. మండంలోని పింజరమడుగుతండకు చెందిన ఆలోత్ లక్ష్మా(48) శనివారం గ్రామ శివారులో ఓ చెరువుల చేపలు పట్టడానికి వెళ్లాడు. సాయంత్రం ఇంటికి వచ్చి భోజనం చేసి నిద్రించాడు. అయితే ఆదివారం తెల్లవారుజామున తీవ్ర అస్వస్థతకు గురయ్యా డు. వెంటనే కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ఓ ప్రైవే టు ఆసుపత్రికి తరలించగా చికిత్స అందించేలోపే మృతి చెందాడు. అతడికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

ముందస్తు ఆస్తిపన్నుల చెల్లింపునకు రేపు ఆఖరు

- చెల్లింపుదారులకు 5శాతం రాయితీ
- ఇప్పటివరకు వసూళ్లు రూ 7.40.కోట్లు

ఖమ్మంకార్పొరేషన్, ఏప్రిల్28: ఎర్లీబర్డ్ పథకం కింద 2024-25 ఏడాదికి సంబంధించి 5శాతం రాయితీపై ముందస్తు ఆస్తిపన్నులు చెల్లించేందుకు మరో రెండురోజుల్లో గడువు ముగియనుంది. ప్రభుత్వం ఈనెల 30వరకు పన్నులు చెల్లించవచ్చని ప్రకటించింది. కాగా ఆదివారం నాటికి ముందస్తు ఆస్తిపన్నులు రూ.7.40కోట్లు వసూలు అయ్యాయి. నగరపాలకసంస్థ పరిధిలో 42,316 మంది ఇళ్ల యజమానులు ఈ పథకానికి అర్హులై ఉండగా, రెవెన్యూ అధికారులు శుక్రవారంనాటికి 12090 మంది నుంచి ముందస్తు ఆస్తిపన్నులు వసూలు చేశారు.

గతఏడాది రూ.8.60కోట్లు వసూలు

గతఏడాది 2023-24 ఏడాదికి సంబంధించి ముందస్తు పన్నులను రూ.8.60కోట్లు వసూలు చేశారు. అయితే ఈ ఏడాది, గత ఏడాదికంటే ఎక్కువగా వసూలు చేయాలని నిర్ణయించారు. అయితే బిల్‌కలెక్టర్లకు లోక్‌సభ ఎన్నికల విధులు కేటాయించటంతో మరో మూడురోజుల్లో లక్ష్యం నెరవేరుతుందా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బిల్‌కలెక్టర్లకు బూత్‌లెవల్ అధికారుల (బీఎల్‌వో) విధులు అప్పగించి, ఓటరు స్లిప్పులు పంచే విధులను అప్పగించారు. దాంతో వారు మధ్యాహ్నం వరకు స్లిప్పులు పంపి, తరువాత ముందస్తు ఆస్తిపన్నుల వసూళ్లకు వెళుతున్నారు. మండుతున్న ఎండలు, ఎన్నికల విధులు వెరశి ముందస్తు ఆస్తిపన్నుల వసూళ్లపై ప్రభావం చూపుతున్నాయి.

ముందస్తు పన్నుల వసూళ్లకు ప్రత్యేక కేంద్రాలు

ముందస్తు పన్నుల వసూళ్లకోసం నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. నగర పాలకసంస్థ కార్యాలయంలో, అలాగే వాణిజ్యప్రాంతమైన గాంధీచౌక్‌తో పాటు శ్రీనివాసనగర్, పంపింగ్‌వెల్‌రోడ్, ముస్తఫానగర్, బుర్హాన్‌పురం, వీడీవోస్‌కాలనీలోని టీడీపీ కార్యాలయం సమీపంలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశారు. షాపింగ్‌మాల్స్‌విద్యాసంస్థలు, రెస్టారెంట్లు, సినిమాహాళ్లు, ఆస్పత్రులపై ప్రత్యేకదృష్టి పెట్టి, ఆయా యజమానుల నుండి ముందస్తు ఆస్తిపన్నులు వసూలు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికేఎక్కువ మొత్తంలో పన్ను చెల్లించే 1974మందికి నోటీసులు అందచేశారు. ముందస్తు ఆస్తిపన్నులు చెల్లించేందుకు అర్హులైన వారికి ఫోన్ మెసేజ్‌లతో పాటు, వారికి వ్యక్తిగతంగా ఫోన్లు చేసేందుకు10మంది ప్రత్యేక సిబ్బందిని నియమించారు.

బదిలీపై వెళుతున్న జిల్లా న్యాయాధికారికి వీడ్కోలు

ఖమ్మంలీగల్, ఏప్రిల్28: బదిలీపై వెళ్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి టీఎస్.జగ్జీవన్‌కుమార్‌ను టీఎస్ సీసీఎస్ ఈయూ జిల్లాశాఖ ఆదివారం వారి నివాస గృహంలో కలిసి సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ చర్ల శ్రీనివాసరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ (మహిళ)ఎమ్.శ్వేత, వైస్ ప్రెసిడెంట్ ఆర్.వెంకట్‌లాల్, ఐ.భాను, జాయింట్ సెక్రటరీ ఎస్.కే.ముబీన్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎ.బంగారయ్య, జిల్లా సెక్రటరీ ఎస్.కే.అబ్బల్ తదితరులు పాల్గొన్నారు.

విస్తరణకు నోచుకోని పల్లిపాడు రోడ్డు

- కొత్తగూడెం నుంచి ఖమ్మానికి దగ్గర దారి
- ప్రైవేటు వాహనాలతో భారీగా పెరిగిన టాఫిక్


జన్నారం ఏటీపై లోలెవల్‌లో ఉన్న వంతెన, పగిడేరులో లోలెవల్ వంతెన

ఏన్కూరు, ఏప్రిల్28: మండల పరిధిలోని గుబ్బగుర్తి, పల్లిపాడు మీదుగా ఖమ్మం వెళ్లే రోడ్డును విస్తరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కొత్తగూడెం నుంచి ఖమ్మం వెళ్లెందుకు ఈ రోడ్డు మార్గం నుంచి వెళితే దూరం, ఇంధన ఖర్చు ఆదా అవుతుంది. దీంతో ఎక్కువగా ప్రైవేటు వాహనాలు వయా ఏన్కూరు, జన్నారం, గుబ్బగుర్తి, పల్లిపాడు రోడ్డు మార్గంలో ప్రయాణిస్తున్నాయి. ఈ కారణంగా ఇటీవల ఈ రహదారిలో ట్రాఫిక్ తీవ్రంగా పెరిగింది. తల్లాడ మీదుగా వెళితే దూరం ఎక్కువ అవుతుంది. ట్రాఫిక్‌సమస్య అధికంగా ఉంటుంది. ఈ రోడ్డు మార్గం గుండా వెళితే సుమారు 5కి.మీ. దూరం తగ్గుతుంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన రోడ్డును ప్రభుత్వం పట్టించుకోవడంలేదు.

లోలెవల్ వంతెనలే ప్రధాన సమస్య

వర్షాకాలంలో ఈ రహదారిలో ప్రయాణం చాలా ఇబ్బందికరంగా మారింది. ఏన్కూరు మండలం జన్నారం, కొణిజర్ల మండలం పగిడేరు వాగులపై లోలెవల్ వంతెనలు ఉండడం వల్ల వర్షాకాలంలో రాకపోకలకు తరుచూ అంతరాయం కలుగుతోంది. కొద్దిపాటి వర్షానికే వాగులు, పొంగి రాకపోకలు నిలిచిపోతున్నాయి.ఈ రోడ్డు అక్కడక్కడ దెబ్బతిన్నది. దీనికితోడు గుబ్బగుర్తి నుంచి పల్లిపాడు వరకు సుమారు ఏడుఎనిమిది కల్వర్టులు శిథిలావస్థలో ఉన్నాయి. రాత్రిప్రయాణానికి వాహనదారులు భయ పడిపోతున్నారు. ఈరోడ్డును అభివృద్ధి చేస్తే జన్నారం, అంజనాపురం, కోనయాపాలెం, గుబ్బగుర్తి, రాంపురం, లక్ష్మీపురం, తీగల బంజర, లాలాపురం, పల్లిపాడు గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ చొరవ తీసుకుని హైలెవల్ వంతెనలు మంజూరు చేయించి అభివృద్ధి చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తనిఖీ

వైరా,ఏప్రిల్28: వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి పరిశీలించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరుగనుందని వచ్చిన ఫిర్యాదుతో వెంటనే అప్రమత్తమైన ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం అధికారి పి.శ్రీనివాస్ అక్కడకు చేరుకొని పరిశీలించారు. అక్కడ ఎలాంటి సమావేశం జరగడం లేదని నిర్ధారించుకొని వెళ్లిపోయారు. ఆతర్వాత మునిసిపల్ కమిషనర్ సీహెచ్.వేణు ఆదేశాలతో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ షేక్.సైదులు తదితరులు కూడా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించి ఎలాంటి సమావేశం జరగడం లేదని ఫొటోలు తీసి అధికారులకు సమాచారం ఇచ్చారు.

బీజేపీని ఓడించండి: పీవోడబ్ల్యూ

వైరా: దేశంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ బీజేపీని ఓడించాలని పీవోడబ్ల్యూ రాష్ట్ర కోశాధికారి ఝాన్సీ లక్ష్మి పిలుపునిచ్చారు. ఆదివారం వైరాలో జరిగిన పీవోడబ్ల్యూ డివిజన్ కమిటీ సమావేశంలో ఆమె ప్రసంగించారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే దేశంలో ప్రజాస్వామ్య మనుగడకే ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువలన బీజేపీ, ఆర్ఎస్ఎస్, ఎన్డీయే శక్తులను ఓడించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నున్నావత్ నీలా, ముత్యాల అప్పమ్మ, యలదండి సుభద్ర, శైలజా, నాగేంద్ర, తడికమళ్ల జ్యోతి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించండి

నేలకొండపల్లి, ఏప్రిల్28: ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘు రాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు, మంత్రి శ్రీనివాస రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాదరెడ్డి కోరారు. ఆదివారం మండల పరిధిలోని నాచేపల్లి, రాయిగూడెం, మంగాపురంతండా, అప్పలనర్సింహాపురం, కొంగర, కాసారం, బుద్దారం, చెర్వుమాధారం, భైరవునిపల్లి తదితర గ్రామాల్లో ప్రసాదరెడ్డి విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటుగా వివిధ వర్గాల ప్రజలను కలుసుకుని రఘు రాంరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చిట్టూరి అచ్చయ్య, గోళ్ళ శ్రీనివాసరావు, శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, ఆకుల శేఖర్, కొర్లకుంట నాగేశ్వరరావు, బొడ్డు బొందయ్య, బోయిన వేణు, బచ్చలకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతో అన్ని వర్గాల సంక్షేమం: తాండ్ర వినీలా

బోనకల్, ఏప్రిల్28: బీజేపీతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయని ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు సతీమణి వినీలా పేర్కొన్నారు. మండంలోని ఆళ్లపాడులో ఆదివారం ఆ పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన చాయిపే చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గోవిందాపురం(ఎ)లో పలు కుటుంబాల వారు బీజేపీలో చేరగా వారికి కండువాలు కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వీరపనేని అప్పారావు, మాజీ ఎంపీటీసీ మందా రాజ్యం, వెంకట్రావు, సురేష్, పరుశురాం, సంగీత, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు నాగేశ్వరావు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలపించండి

నేలకొండపల్లి: తాండ్ర వినోద్‌రావును భారీమెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం బీజేపీ కార్యకర్తలు మండల పరిధిలోని కొత్తకొత్తూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం బీజేపీ మండల కార్యదర్శి పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ ఇంటింటి ప్రారంలో ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నదన్నారు. కార్యక్రమంలో పిట్టల సూరిబాబు, రామావత్ దేవాల, మూడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

వైరా, ఏప్రిల్28: మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మోరంపూడి బాబూరావు సహా పలువురు ఆదివారం ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మండల కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఎంపీ ఎన్నికల పరిశీలకుడు రామిరెడ్డి గోపాల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, శీలం వెంకటనర్సిరెడ్డి, మచ్చా బుజ్జీ, మట్టూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్...

తల్లాడ: తల్లాడ మండలం కుర్నవల్లికి చెందిన బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ బోజెడ్ల దిలీప్ శనివారం రాత్రి హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సాగర్, సురేందర్‌రెడ్డి, కల్యాణ్, ప్రశాంత్, శ్రీరామ్ పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో తుమ్మల పూజలు


తుమ్మలను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు


పూజలు నిర్వహిస్తున్న రామసహాయం, మువ్వా


పూజలు నిర్వహిస్తున్న సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లిరూరల్, ఏప్రిల్28: సత్తుపల్లిలోని జవహర్ నగర్‌లో ఇటీవల పునఃప్రతిష్ఠించుకున్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 16రోజుల పండుగను పురస్కరించుకుని ఆలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మలను పూర్ణకుంభంతో ఆలయంలోకి ఆహ్వానించగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అంతకముందు తుమ్మల గుడిపాడులో పెద్దమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చల్లగుళ్ల నరసింహారావు, దొడ్డాకుల గోపాలరావు, వెల్లి జగన్మోహన రావు, అద్దంకి అనిల్, గుడ్లూరు రవి, గట్టె వాసు, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, మానుకోట ప్రసాద్,సరోజిని, బాబీ, సురేష్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

అంకమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

తల్లాడ: తల్లాడ మండలం అన్నారుగూడెంలోని అంకమ్మ దేవాలయంలో అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మ అమ్మవార్లను దర్శించుకొనేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఈనెల 24నుంచి ప్రారంభమైన జాతర ఆదివారం ముగింపు సందర్భంగా ఎంపీ నామా, మాజీ ఎమ్మెల్యే సండ్ర, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం తదితర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ దొడ్డా శ్రీనివాసరావు, సభ్యులు దొడ్డా చిన్నశ్రీనివాసరావు, దుగ్గినేని సత్యనారాయణ, అన్నదానం దాతలు గోపిశెట్టి నాగేశ్వరరావు, గోవిందు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రముఖుల పూజలు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి పట్టణంలోని గుడిపాడులో వేంచేసియున్న పెద్దమ్మతల్లి ఆలయం వద్ద టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబుతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు ఇరువురిని ప్రత్యేకంగా సన్మానించగా ఆలయ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మునిసిపల్ చైర్‌పర్సన్ కూసంపూడి మహేష్‌లు పట్టణంలోని గుడిపాడులోని సాగుతున్న పెద్దమ్మతల్లి జాతరలో పాల్గొన్నారు. ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన సండ్ర ఆ పెద్దమ్మతల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని, ఆ తల్లి దీవెనలతో మనం చేసే కార్యాలన్నీ సఫలం కావాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఆయన వెంట దొడ్డా శంకరరావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, మాధురి మధు, మారుతి సూరిబాబు, వల్లభనేని పవన్ తదితరులున్నారు.

ముగిసిన గురువమ్మతల్లి జాతర

కారేపల్లి: మండల పరిధిలోని పేరుపల్లిలో ఈనెల 22 నుంచి ప్రారంభమైన గురువమ్మతల్లి, గోపయ్యస్వామి వారి జాతర ఆదివారంతో ముగిసింది. ముగింపురోజు గ్రామస్థులు మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలోని మహిళలు అమ్మవారికి పూజలు నిర్వహించి అనంతరం బోనాలు సమర్పించారు. జాతరకు నిర్వహణకు సహకరించిన వారికి ఆలయ చైర్మన్ పుట్టనాగేశ్వరరావు, ఆలయ నిర్వహకమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

అలుపెరగని పోరాటం పుస్తకావిష్కరణ

వైరా, ఏప్రిల్28: ఆదివారం వైరాలోని బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో అలుపెరగని పోరాటం అనే పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బొంతు రాంబాబు, అనువాదకుడు బోడపట్ల రవీంద్ర ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోట ప్రేమ్‌కుమార్, మాజీ ఎంపీపీ బొంతు సమత, సీపీఎం పట్టణ, మండల కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, పారుపల్లి చంద్రశేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జడ్పీటీసీల రహస్య సమావేశం

- కాంగ్రెస్‌లో చేరేందుకు చర్చ
- ముదిగొండలో మంతనాలు


ముదిగొండలో సమావేశమైన జడ్పీటీసీలు

పెనుబల్లి,ఏప్రిల్28: బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదు గురు జడ్పీటీసీలు కాంగ్రెస్‌లో చేరేందుకు రహస్య సమావేశాన్ని నిర్వహించారు. ఆదివారం ముదిగొండలో ఈ సమావేశం నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం. ముదిగొండ, పెనుబల్లి, చింతకాని, వైరా, ఎర్రుపాలెం జడ్పీటీసీలు పసుపులేటి దుర్గ, చెక్కిలాల మోహన్‌రావు, తిరుపతి కిషోర్, నంబూరి కనకదుర్గ, శీలం కవిత హాజర య్యారు. ఆతర్వాత ముదిగొండ జడ్పీటీసీ పసుపులేటి దుర్గ ఇంట్లో వీరందరూ సమావేశమై కాంగ్రెస్‌లో చేరేందుకు మంతనాలు జరిపారు. మరికొంతమంది జడ్పీటీసీలను కూడా సంప్రదించి మూకుమ్మడిగా కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

ఖమ్మంలో కొరటాల



సినీ దర్శకుడు కొరటాల శివ ఆదివారం రాత్రి ఖమ్మం మెరిశారు. సోదరుడు కొరటాల సుభాస్ చంద్రబోస్ కుమారుడు అనూప్ వివాహానికి ఆయన హాజరయ్యారు. ఈ వేడుక ఆదివారం రఘునాథపాలెం మండలంలోని వీ-వెంకటాయపాలెంలో జరిగింది. కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఆయన్ను కలుసుకునేందుకు సినీ అభిమానులు ఆసక్తి చూపారు. -రఘునాథపాలెం

బావిలోపడి రైతు మృతి



చింతకాని, ఏప్రిల్28: ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి రైతు మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని నాగులవంచలో ఆదివారం జరిగింది. గ్రామస్థుల వివరాల ప్రకారం.. తుమ్మలపల్లి వెంకటరావు (44) పొలానికి నీరు పెట్టేందుకు ఆదివారం ఉదయం వెళ్లాడు. మోటారు పైపులో నీళ్లు లేకపోవడంతో సరిచేసే క్రమంలో కాలు జారి బావిలో పడ్డాడు. ఈత రాకపోవటంతో మృతి చెందాడు. మధ్యాహ్నం అయిన ఇంటికి తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లారు. బావిలో మృతదేహాన్ని గుర్తించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ నాగుల్‌మీరా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

వివాహిత ఆత్మహత్య

కూసుమంచి,ఏప్రిల్28: మండల పరిధిలోని పాలేరు గ్రామానికి చెందిన వివాహిత నూకల తేజశ్రీ (26) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆదివారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భర్త రంజిత్ రెడ్డి మిషన్ భగీరథ ప్రాజెక్టులో పనిచేస్తాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతురాలుకు ఏడాదిన్నర కూతురు ఉండగా, ప్రస్తుతం నాలుగు నెలల గర్భిణీ.

దాహార్తి తీర్చుతున్న చలివేంద్రాలు

- కల్లూరు బస్టాండులో నిత్యం చల్లని తాగునీరు
- రెండేళ్లుగా వేసవిలో ఉచిత మజ్జిగ పంపిణీ
- నేలకొండపల్లిలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ, శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో..


జావను పంపిణీ చేస్తున్న సత్యసాయి సేవాసమితి సభ్యులు


కల్లూరు బస్టాండ్‌లో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఎస్ఐ(ఫైల్)


చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన దృశ్యం(ఫైల్)

కల్లూరు/నేలకొండపల్లి, ఏప్రిల్28: దాతల సాయంతో జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో చల్లని తాగునీరు, మజ్జిగ అందజేస్తున్నారు. వారి దాతృత్వంతో మండువేసవిలో బాటసారుల గొంతుత దుపుతున్నారు. సత్తుపల్లి డిపో మేనేజర్ చొరవతో, పలువురు దాతల సాయంతో మజ్జిగ, మినరల్ వాటర్ అందించేందుకు ముందుకు వస్తున్నారు. రెండు సంత్సరాలుగా కూలింగ్ వాటర్‌ను రాజ్యలక్ష్మిసూపర్ మార్కెట్ యాజమాన్యం అందించగా, తాజాగా ఈ ఏడాది నుంచి స్థానికుడైన ఆళ్లకుంట నరసింహారావు నిత్యం 25 నుంచి 30 క్యాన్లు వరకు మినరల్ వాటర్‌ను ప్రయాణికులకు అందిస్తున్నారు. ఇదే తరహాలో వేసవిలో ప్రయాణికుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పలువురు దాతల సహకారంతో ఉచితంగా మజ్జిగ పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈనెల 1 నుంచి 60 రోజులు పాటుగా ఉచిత మజ్జిగ పంపిణీ చేయనున్నారు. సత్తుపల్లి డిపో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు ప్రయాణికులకు మినరల్ వాటర్‌తో పాటుగా ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం సజావుగా సాగేందుకు అనుసంధాన కర్తగా వ్యవహరిస్తున్నారు. ప్రయాణికులమన్నలు అందుకునేలా కృషి చేస్తున్నారు. వడదెబ్బ నివారణకు ప్రయాణికుల కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచారు.

ఆర్టీసీ సమాచారానికి ప్రత్యేక వాట్సప్ గ్రూపు

కల్లూరు మండలంలో ప్రయాణికులకు ఆర్టీసీ సమాచారం అందించేందుకు సత్తుపల్లి డిపో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు తన మొబైల్ ఫోన్లో 500 మంది సభ్యులతో ప్రత్యేక ఆర్టీసీ సమాచారం వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో 2021 నుంచి సేవలు అందిస్తున్నారు. రిజర్వేషన్ బస్సులు, సమయపాలన వివరాలు, రాష్ట్రంలో ఉన్న అన్ని బస్సుల వివరాలు, ఆ సంస్థ ఎండి సజ్జనార్ సందేశాలు ఈ గ్రూపు ద్వారా ప్రయాణికులకు చేరవేస్తున్నారు..

నేలకొండపల్లిలో మజ్జిగ, రాగాజావ..

నేలకొండపల్లి: భక్తరామదాసు సర్వీస్ సొసైటీ, భగవాన్ శ్రీసత్యసాయి సేవా సమితిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలు ప్రజల దాహార్తిని తీరుస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నాయి. భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద నిత్యం చల్లని తాగునీటితో పాటుగా నిమ్మరసం కలిపిన చల్లని మజ్జిగను అందిస్తున్నారు. భగవాన్ శ్రీసత్యసాయి సేవాసమితి ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద తాగునీటితో పాటుగా రాగి జావను అందిస్తున్నారు. రోజుకొక వెరైటీ పదార్థాన్ని అందించటానికి చర్యలు తీసుకుంటున్నట్లు సేవా సమితి నేలకొండపల్లి కన్వీనర్ గెల్లా వెంకటరమణగుప్తా చెప్పారు. మొత్తంగా భక్తరామదాసు సర్వీస్ సొసైటీ, భగవాన్ శ్రీసత్యసాయి సేవాసమితిలు నిర్వహిస్తున్న చలివేంద్రాలు మాత్రం ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నాయనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

రెవెన్యూ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- కమ్మ మహాజన సంఘం అధ్యక్షుడు ఏర్నేని

ఖమ్మంకలెక్టరేట్, ఏప్రిల్28: రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఉందని కమ్మమహాజన సంఘం అధ్యక్షుడు ఏర్నేని రామారావు అన్నారు. ఆదివారం బైపాస్‌రోడ్డులో ఓ ఫంక్షన్‌హాల్లో రెవెన్యూ విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతూ 30ఏళ్లుగా అలుపెరగకుండా అటు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా పని చేసిన విశ్రాంతి ఉద్యోగుల సమస్యలుకూడా తీర్చవలసిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వానికి ఉందని అన్నారు. సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఉద్యోగంలో ఎదుర్కొన్న సవాళ్లు తదితర అంశాలపై ఆత్మీయ సమ్మేళనంలో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం.రామారావు, కళ్యాణం కృష్ణయ్య, చంద్రమోహన్, మురళీకృష్ణ , మల్లెంపాటి సుధాకర్ సుబయ్య పాల్గొన్నారు.



దాతల సహకారంతో గ్రంథాలయం ప్రారంభం


గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న దాతలు

కల్లూరు, ఏప్రిల్28: మండలంలోని చిన్నకోరుకొండి గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన మీనిగ్రంథాలయాన్ని ఆదివారం ప్రారంభిం చారు. పోలీసుశాఖలో విశ్రాంత ఏఎస్ఐ కుమ్మరి రామారావు, చినాల శేషగిరి, తో పాటుగా పలు ప్రాంతాల్లో పోలీసు ఉద్యోగాలు చేస్తున్న వారు ఈ గ్రంథాలయానికి అవసరమైన పుస్తకాలు, దినపత్రికలు అందించేలా ఆర్థిక చేయూత నిచ్చారు. హైదరాబాద్‌కు చెందిన వీఐపీ ఐఏఎస్ అకాడమీ సంస్థ అధినేత పివి అశోక్‌కుమార్ రూ.20వేల పోటీఅ పరీక్షల పుస్తకాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు సీటి పోలీసు కానిస్టేబుల్ చెన్నా శేషగిరి, విశ్రాంత విద్యుత్‌శాఖ ఏడి కుమ్మరి నరిసింహారావు, జూపల్లి రామకృష్ణ, అనుషా, కార్యదర్శి నర్మద, బ్యాంకు మేనేజర్ రామకృష్ణ, చలమల సత్యనారాయణ, ఇంటి శ్రీనువాసరావు పాల్గొన్నారు.

వినోద్‌కు నివాళి

ఖమ్మంచర్చికాంపౌండ్, ఏప్రిల్28: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం కొమరారంలో ఆదివారం గుండెపోటుతో మృతి చెందిన మాదిగ హక్కుల దండోర నాయకుడు కాంపాటి వినోద్‌కు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ నివాళులర్పించారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలదండలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దుపెల్లి శ్రీను మాదిగ, సక్కుర్తి కోటేశ్వరరావు కనకపుడి వీరస్వామి, కొండా వెంకన్న, చెరుకుపల్లి చిన్న భద్రయ్య పాల్గొన్నారు.